





# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL /2012/44706

గురువారం 21 మే 2026 | Akshara Rekha Telugu Daily | వెల : 3/- | సంపుటి : 14 | సంచిక : 352 | పేజీలు : 8


## జలమండలిలో అవినీతి జలగలు!

- కుర్చీ వదలరు - అక్కడి నుంచి కదలరు
- హైదరాబాద్ జలమండలిలో అవినీతిపై మరోసారి తీవ్ర చర్చ
- జలమండలిలో ఏ పనికైనా కమీషన్లు
- ప్రాజెక్టుల విభాగంలో రూ.కోట్ల దందా
- జలమండలిలో సంవత్సరాలుగా కొనసాగుతున్న అవినీతి వ్యవస్థపై చర్చ




హైదరాబాద్

హైదరాబాద్ మహానగరానికి తాగునీటిని అందించే జలమండలిలో అవినీతి ఆరోపణలు మళ్లీ తీవ్ర చర్చకు దారితీశాయి. నల్లాల కనెక్షన్ల మంజూరు నుంచి భారీ ప్రాజెక్టుల నిర్మాణాల వరకు అక్రమాలు సాధారణ వ్యవహారంగా మారాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల జలమండలి ప్రాజెక్టుల విభాగం జనరల్ మేనేజర్ కుమార్ ఇంట్లో ఏసీబీ సోదాలు నిర్వహించి భారీ స్థిర, చరాస్తులను గుర్తించడం ఈ వ్యవహారాన్ని మరింత సంచలనంగా - మిగతా3లో



## ఆర్థిక తుపాను రాబోతుంది

- మహనీయుల విగ్రహాల ముందు తలలు వంచడం పెద్ద ఫ్యాషన్‌గా మారింది
- మహనీయులను స్మరించుకుంటున్నామే తప్ప, వారు నమ్మిన సిద్ధాంతాలను సరిగ్గా కాపాడుకోలేకపోతున్నామని రాహుల్ వ్యాఖ్య
- రాబోయే రోజుల్లో రైతులకు ఎరువులు కూడా దొరకని పరిస్థితి రానుంది
- రానున్న కొద్ది నెలల్లో ద్రవ్యోల్బణం ఎక్కడికి చేరుతుందో. పెట్రోల్, డీజిల్, గ్యాస్, పప్పుధాన్యాలు, బియ్యం ధరలు ఎక్కడికి చేరుతాయో మీరే చూడండి

## అంతర్జాతీయ స్థాయి సంస్థలు ఫ్యూచర్‌సిటీకి



- హెల్త్ క్లస్టర్ ఫ్యూచర్ సిటీ వచ్చేలా చర్యలు
- ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో పరిశ్రమల శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- ఫ్యూచర్ సిటీలో భూముల కేటాయింపు, పరిశ్రమల ఏర్పాటుపై చర్చ
- అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్‌సిటీకి తీసుకురావాలని వెల్లడి

హైదరాబాద్

భారత్ ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే నెలలో ఫ్యూచర్ సిటీ ఇండ్రస్టియల్ పార్క్‌లో పరిశ్రమలకు శంకుస్థాపనలు జరిగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. బుల్లెట్ ట్రైన్ కోసం భూ సేకరణ ప్రారంభించాలని, ఫ్యూచర్ సిటీలో 1500 ఎకరాల్లో డేటా సిటీ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని - మిగతా3లో

## పేదలకు ఉచిత వైద్యం తప్పనిసరి..

- ప్రైవేట్ ఆసుపత్రులకు సుప్రీంకోర్టు గట్టి హెచ్చరిక!
- సామాన్యులకు వైద్యం అందని ద్రాక్ష కావొద్దని గట్టిగా చెప్పిన న్యాయస్థానం..
- ప్రభుత్వ రాయితీలు, తక్కువ ధరల భూములపై నిర్మించిన ప్రైవేట్ ఆసుపత్రులు పేద రోగులకు ఉచిత సేవలు అందించాల్సిందేనని స్పష్టం
- గతంలో ఇచ్చిన తీర్పులను బేఖాతరు చేస్తున్న యాజమాన్యాలపై కోర్టు తీవ్ర అసహనం
- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



## నకిలీ సోషల్ మీడియా అకౌంట్స్‌పై ఉక్కుపాదం

- నీట్ పరీక్షకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు
- కేంద్ర భద్రతా, నిఘా సంస్థలతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం
- పరీక్షను సురక్షితంగా, పటిష్టంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అప్రమత్తతను పెంచాలి
- పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి



## సీఏఏ పరిధిలోకి రాని ప్రతి ఒక్కరూ చొరబాటుదారులే

- వారిని దేశం నుంచి పంపించేస్తాం : బంగాల్ సీఎం
- సరిహద్దు కంచె కోసం దీూఖీకు భూమిని అప్పగించిన బంగాల్ సర్కార్
- గత ప్రభుత్వ ఓటు బ్యాంకు రాజకీయాలు వల్ల భూమి బదిలీ నిలిచిపోయింది
- బంగాల్ రాష్ట్రం బంగ్లాదేశ్‌తో సుమారు 2,200 కిలోమీటర్ల మేర అంతర్జాతీయ సరిహద్దును పంచుకుంటోంది



## హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ



- చెరో 50 శాతం చొప్పున ముందుకెళ్లేందుకు కేంద్రం సిద్ధం
- హైదరాబాద్ ప్రాజెక్టులపై కేంద్రమంత్రులు ఖట్టర్, కిషన్ రెడ్డి సమీక్ష
- హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళనపై చర్చ
- మెట్రో విస్తరణకు సూత్రప్రాయ అంగీకారం
- కేంద్ర, రాష్ట్రాలు చెరో సగం ఖర్చుతో ముందుకెళ్లేందుకు సిద్ధం




## ఏఐఏడీఎంకే మద్దతు తీసుకోవద్దు

- అది ప్రజాతీర్పునకు వ్యతిరేకం
- టీవీకేకు సీపీఐ(ఎం) హెచ్చరిక
- తమిళనాట రసవత్తర రాజకీయాలు
- ఏఐఏడీఎంకే మద్దతు తీసుకోవద్దని టీవీకేకు సీపీఐ(ఎం) హెచ్చరిక
- అది ప్రజాతీర్పునకు విరుద్ధమని వ్యాఖ్య

## విద్యారంగ పెట్టుబడులకు ఎఫ్‌ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వండి

- నిర్మలమ్మకు భట్టి రిక్వెస్ట్
- రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై కేంద్ర ఆర్థిక మంత్రితో భట్టి చర్చ
- ఎస్ఏఎస్‌సీఐ కింద రాష్ట్రానికి అదనంగా రూ.5 వేల కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి
- యంగ్ ఇండియా స్కూల్స్ గురించి కేంద్రమంత్రికి వివరణ



హైదరాబాద్

దిల్లీలో పర్యటిస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై కేంద్రమంత్రితో చర్చించారు. ఆపై ఎస్ఏఎస్‌సీఐ కింద రాష్ట్రానికి అదనంగా రూ.5 వేల కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు రాష్ట్రం లోని విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులను వివరించిన భట్టి విక్రమార్క, మానవ వనరుల అభివృద్ధికి రాష్ట్రం చేపట్టిన కార్యక్రమాల వివరాలను తెలిపారు. యంగ్ ఇండియా స్కూల్స్ గురించి కేంద్రమంత్రికి వివరించిన - మిగతా3లో

# ఆర్థిక తుపాను రాబోతుంది

దేశ రాజ్యాంగంపై నిరంతరాయంగా దాడులు జరుగుతున్నాయని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. రాజ్యాంగాన్ని బలహీనపరిచే కుట్రలు సాగుతున్నాయని, దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. ఉత్తర్‌ప్రదేశ్ రాయ్‌బరేలీలో జరిగిన బహుజన్ స్వాభిమాన్ సభలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. భారత రాజ్యాంగం అనేది కేవలం ఒక సాధారణ పత్రం కాదని, అది డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీ సిద్ధాంతాలకు సజీవ రూపమని తెలిపారు. మహనీయులను స్మరించుకుంటున్నామే తప్ప, వారు నమ్మిన సిద్ధాంతాలను సరిగ్గా కాపాడుకోలేకపోతున్నామని చెప్పారు. మహనీయుల విగ్రహాల ముందు తలలు వంచడం పెద్ద ఫ్యాషన్‌గా మారిందని, కానీ అదే మహనీయులు రాసిన రాజ్యాంగంపై, వారు నమ్మిన సిద్ధాంతాలపై దాడులు జరుగుతుంటే మాత్రం అందరూ మౌనంగా ఉంటున్నారని మండిపడ్డారు. రాజ్యాంగంపై ప్రధాని మోదీ రోజు దాడి చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచడం, దేశంలో కుల గణన చేపట్టకపోవడం ఇందులో భాగమేనన్నారు. దేశ ప్రయోజనాలను పణంగా పెట్టి అంబానీ, అదానీ వంటి పెద్ద పారిశ్రామికవేత్తల ప్రయోజనాలకే కేంద్ర ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తోందని రాహుల? గాంధీ దుయ్యబట్టారు.

"ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశాలకు వెళ్లొద్దు, బంగారం కొనొద్దు, ఎలక్ట్రిక్ వాహనాలు కొనండి అని చెప్తున్నారు. ఆయనే స్వయంగా వేల కోట్ల రూపాయల విలువైన విమానాల్లో విదేశీ పర్యటనలకు వెళ్తున్నారు. రాబోయే రోజుల్లో రైతులకు ఎరువులు కూడా దొరకని పరిస్థితి రానుంది. ఆర్థిక తుపాను రాబోతుంది. మీరే చూడండి. రానున్న కొద్ది నెలల్లో ద్రవ్యోల్బణం ఎక్కడికి చేరుతుందో. పెట్రోల్, డీజిల్, గ్యాస్, పప్పుధాన్యాలు, బియ్యం ధరలు



ఎక్కడికి చేరుతాయో మీరే చూడండి. ఎన్నికలకు ముందు దేశంలో పెట్రోల్, గ్యాస్ కొరత ఏమీ లేదని ప్రధాని చెప్పారు. పెట్రోల్ ధరలు పెరగవన్నారు. ఈరోజు పెట్రోల్ ధరలు పెరుగుతుంటే అంబానీ మాత్రం భారతదేశం నుంచి విదేశాలకు పెట్రోల్‌ను ఎగుమతి చేస్తున్నారు. అంబానీ రష్యా నుంచి పెట్రోల్‌ను కొనుగోలు చేసి విదేశాల్లో విక్రయిస్తున్నారు. ఆ డబ్బుతోనే ప్రధానికి నిధులు సమకూరుస్తున్నారు."

**'అలా చేయకుండా మెలోనితో కలిసి చాక్లెట్లు తిని వీడియోలు చేశారు'**

మరోవైపు ఇటలీ ప్రధాన మంత్రి జార్జియా మెలోనికి ప్రధాని మోదీ మెలోడి చాక్లెట్లు ఇవ్వడంపైనా రాహుల్? స్పందించారు. ప్రజల రక్షణ కోసం చర్యలు తీసుకోవాల్సిన ఆయన, ఇటలీ ప్రధానితో చాక్లెట్లు తిని వీడియోలు తీశారని ఎద్దేవా చేశారు. అమేఠీలో నిర్వహించిన సభలో మాట్లాడిన ఆయన ఈ మేరకు ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. "మనకు చమురు హార్మూజ్ జలసంధి గుండా వస్తుంది కానీ ఇప్పుడు దానిని మూసివేశారు. అయినా, ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలకు ముందు చమురు, గ్యాస్, పెట్రోల్ కొరత లేదని, అంతా బాగానే ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. గత రెండు నెలలుగా పార్లమెంటులోనూ, ప్రసంగాల్లోనూ ఒక ఆర్థిక తుఫాను రాబోతోందని నేను నెలల తరబడి చెబుతూనే ఉన్నాను. దీని వల్ల రైతులు, కార్మికులు, యువత, సోదరీమణులు తీవ్రంగా నష్టపోబోతున్నారు. ఇలా చెబితే బీజేపీ నాయకులు నన్ను ఎగతాళి చేస్తున్నారు. ప్రజలను రక్షించడానికి, వారికి ఆర్థిక రక్షణ కవచం కోసం నరేంద్ర మోదీ గత మూడు నెలలుగా చర్యలు తీసుకోవాల్సింది. కానీ ఆయన అలా చేయలేదు. దానికి బదులుగా ఆయన ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనితో కలిసి చాక్లెట్లు తిని వీడియోలు చేశారు." అని రాహుల్ గాంధీ అన్నారు.

"ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనిని కలవడానికి వెళ్లే ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత ప్రజలతో ఒక ఆర్థిక తుఫాను రాబోతోందని చెప్పారు. ప్రజలు పెట్రోల్ తక్కువగా వాడాలని, బంగారం కొనవద్దని, తక్కువ ఖర్చు చేయాలని, విదేశాలకు ప్రయాణించడం మానుకోవాలని అన్నారు. కానీ, కేవలం ఒక్క రోజు తర్వాత మోదీ తన జేబులో చాక్లెట్లు పెట్టుకుని రూ. 3,000–4,000 కోట్ల విలువైన విమానం ఎక్కి ఇటలీకి వెళ్లారు. అక్కడ ప్రధానమంత్రికి మెలోని చాక్లెట్ ఇచ్చారు. ఈ దేశ ప్రజలను ఏ విధంగా అపహాస్యం చేస్తున్నారో ఇప్పుడు చూడండి. పెట్రోల్, గ్యాస్ కొరత ఉంది. వ్యాపారాలు, ఫ్యాక్టరీలు మూతపడుతున్నాయి. ద్రవ్యోల్బణం పెరుగుతోంది, రైతులకు ఎరువులు అందడం లేదు, మొత్తం పారిశ్రామిక వ్యవస్థ కుప్పకూలుతుంది. 'పెద్ద నోట్ల రద్దు తర్వాత నల్లధనాన్ని నిర్మూలించకపోతే నన్ను ఉరితీయండి' అని నరేంద్ర మోదీ అన్నారు. మీకు గుర్తుందా? ఆయన చేతులు జోడించి ఏడుస్తూ ఆ మాట అన్నారు. కొవిడ్ సమయంలో లాక్‌డౌన్ విధించారు, కార్మికులు నష్టపోయారు, రైతులు నాశనమయ్యారు. ఇప్పుడు మరోసారి చేతులు జోడించి ఏడ్చే సమయం వస్తోంది." అని రాహుల్ గాంధీ అన్నారు.

# ఏఐఏడీఎంకే మద్దతు తీసుకోవద్దు

తమిళనాట విజయ్ నేతృత్వంలోని టీవీకే సర్కార్‌కు ఆదిలోనే తీవ్ర అడ్డంకులు ఏర్పడుతున్నాయి. టీవీకే సర్కార్ ఒకవేళ ఏఐఏడీఎంకే మద్దతు స్వీకరించినా లేదా ఆ పార్టీని మంత్రివర్గంలో చేర్చుకున్నా, తాము వెలుపల నుంచి ఇస్తున్న మద్దతును పునఃసమీక్షించుకోవాల్సి ఉంటుందని సీపీఐ(ఎం) తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి పి.షణ్ముగం హెచ్చరించారు. మంగళవారం తిరువారూర్ జిల్లా తిరుతురైపూండిలో విలేకరులతో మాట్లాడిన షణ్ముగం, రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వాన్ని కాపాడటానికి మాత్రమే విజయ్ సర్కార్?కు మద్దతు ఇచ్చామని తెలిపారు. గవర్నర్ పాలన పేరుతో దొడ్డిదారి గుండా బీజేపీ అధికారంలోకి రాకుండా నిరోధించడానికే తాము టీవీకేకు అండగా నిలిచామని పేర్కొన్నారు. "108 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించిన టీవీకేకు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే హక్కు ఉంది. అందుకే బీజేపీ ప్రభుత్వం గవర్నర్ పాలన పేరుతో ఇక్కడ దొడ్డిదారిన పాలన చేయకూడదని మేము భావించాం. తమిళనాట మళ్లీ ఎన్నికలు జరగకూడదనే ఉద్దేశంతోనే మేము విజయ్ సర్కార్?కు మద్దతు ఇచ్చాం" అని అన్నారు.

"తమిళనాడులో ప్రత్యామ్నాయ పరిపాలన అందిస్తామనే వాగ్దానంతో విజయ్ అధికారంలోకి వచ్చారు. కాబట్టి ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం (ఏఐఏడీఎంకే)ను ప్రభుత్వంలో భాగం చేయడం సరికాదు. ప్రజలు ఏఐఏడీఎంకే, డీఎంకే పార్టీలకు ప్రత్యామ్నాయంగా టీవీకేకు ఓటు వేశారు. అలాంటి పార్టీల మద్దతును ఇప్పుడు టీవీకే స్వీకరించడం లేదా వారిని మంత్రివర్గంలో చేర్చుకోవడం అనేది ప్రజా తీర్పునకు, వారి ఆశయానికి పూర్తిగా వ్యతిరేకం." అయితే అధికార పార్టీ ఆ దిశగా అడుగులు వేయదని తాము ఆశిస్తున్నట్లు పి.షణ్ముగం పేర్కొన్నారు. కానీ ఒక వేళ ఏఐఏడీఎంకే మద్దతు తీసుకోవాలనే నిర్ణయమే తీసుకుంటే, తాము ఇస్తున్న మద్దతును సమీక్షించుకోవడానికి వామపక్ష పార్టీలు సిద్ధంగా ఉంటాయని ఆయన



హెచ్చరించారు. ఇక ఏఐఏడీఎంకే అంతర్గత పరిణామాలపై స్పందిస్తూ, ఆ పార్టీలో వర్గ పోరాటాలు కొత్తేమీ కాదని అన్నారు. వాటిని ప్రజల సంక్షేమంతో సంబంధం లేని అంతర్గత విషయాలుగా షణ్ముగం అభివర్ణించారు.

ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే నేతృత్వంలోని కూటమిలో భాగంగా సీపీఐ(ఎం), సీపీఎంలు పోటీ చేసి, చెరో రెండేసి స్థానాలను గెలుచుకున్నాయి. మరోవైపు విజయ్ టీవీకే పార్టీ 108 స్థానాల్లో జయకేతనం ఎగురవేసి, అతిపెద్ద పార్టీగా నిలిచింది. అయితే మ్యాజిక్ ఫిగర్?కు 10 స్థానాల దూరంలో నిలిచిపోయారు. దీనితో అక్కడ గవర్నర్ పాలన గానీ, మళ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలు గానీ ఉన్నాయనే వార్తలు వచ్చాయి. మరోవైపు డీఎంకే, ఏఐఏడీఎంకేలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయనే రూమర్స్ కూడా వచ్చాయి. అయితే డీఎంకే కూటమి నుంచి అనూహ్యంగా కాంగ్రెస్ బయటకు వచ్చి విజయ్?కు మద్దతు ఇచ్చింది. తర్వాత సీపీఐ(ఎం), వీకేసీ, ఐయూఎంఎల్ తదితర పార్టీలు ఆయను మద్దతు ప్రకటించాయి. దీనితో విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు.

ఇక ఫ్లోర్ టెస్ట్ సమయానికి ఏఐఏడీఎంకే నుంచి గెలిచిన కొందరు ఎమ్మెల్యేలు కూడా విజయ్?కు సపోర్ట్ చేయడం గమనార్హం.

**వీసీకే, ఐయూఎంఎల్‌కు ఆహ్వానం**

మరోవైపు రాష్ట్రమంత్రివర్గంలో చేరాలని తమిళనాడు ప్రజా పనులు, క్రీడాభివృద్ధి శాఖ మంత్రి అధవ్? అర్జున బుధవారం వీసీకే, ఐయూఎంఎల్? పార్టీలకు ఆహ్వానం పలికారు. ఎలాగైనా అధికారంలోకి రావాలనే లక్ష్యంతో డీఎంకే, ఏఐఏడీఎంకే పార్టీలు పరస్పరం చేతులు కలిపి, టీవీకీ సర్కార్ ఏర్పడకుండా అడ్డుకోవడానికి ప్రయత్నించాయని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి విజయ్? తన మంత్రివర్గం ఒకే కుటుంబంలా పనిచేయాలని ఆశిస్తున్నారని, వామపక్ష పార్టీలను కూడా తన మంత్రివర్గంలో చేర్చుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారని అధవ్ అర్జున పరోక్షంగా సూచించారు.

**మంత్రివర్గంలో చేరికపై ఆలోచిస్తాం!**

మరోవైపు రాష్ట్ర మంత్రి వర్గంలో చేరాలంటూ టీవీకే నేత అధవ్? అర్జున ఇచ్చిన ఆహ్వానంపై, వీసీకే అధ్యక్షుడు థోల్? తిరుమావలవన్ తనదైన రీతిలో? స్పందించారు. "మేము టీవీకే ఆహ్వానాన్ని గౌరవిస్తున్నాం. మేము ప్రస్తుతం డీఎంకే కూటమిలోనే ఉన్నాం. అయితే మా పార్టీ ఉన్నత స్థాయి కమిటీ సమావేశం జరిగినప్పుడు, చాలా మంది మంత్రివర్గంలో భాగం కావాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మేము పార్టీ కార్యకర్తలతో కూడా చర్చించి, మా నిర్ణయాన్ని ప్రకటిస్తాం" అని అన్నారు.

# నకిలీ సోషల్ మీడియా అకౌంట్స్‌పై ఉక్కుపాదం

రాబోయే నీట్ పునఃపరీక్షను అత్యంత పారదర్శకంగా, సురక్షితంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ముమ్మర చర్యలు చేపట్టింది.. దీనిలో భాగంగా మంగళవారం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. కేంద్ర భద్రతా, నిఘా (ఇంటెలిజెన్స్) ఏజెన్సీల ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అత్యున్నత స్థాయి నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. పరీక్షను సురక్షితంగా, పటిష్టంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అప్రమత్తతను పెంచాలని, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ధర్మేంద్ర ప్రధాన్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యా మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్‌టీఏ) డైరెక్టర్ జనరల్ కూడా పాల్గొన్నారు. ముందుగానే లోపాలను గుర్తించి, సకాలంలో నివారణ, సవరణ చర్యలు తీసుకునేందుకు జరుగుతున్న సన్నాహాలను ఈ సమావేశంలో వివరంగా సమీక్షించారు.

నకిలీ సోషల్ మీడియా నెట్‌వర్క్‌లపై నిఘా

ఈ సమావేశంలో భాగంగా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన మెటా (వీమ్ఖు), గూగుల్ (+శీశీస్త్రశ్రీవ), టెలిగ్రామ్ ప్రతినిధులతో కూడా ప్రత్యేకంగా భేటీ అయ్యారు. పోటీ పరీక్షల సమయంలో టెలిగ్రామ్ ఛానళు ,, అనామక ఆన్‌లైన్ గ్రూపుల ద్వారా వ్యాపిస్తున్న తప్పుడు సమాచారంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రధాన పరీక్షలకు ముందు ఇలాంటి అనేక ఛానెళ్లు అత్యంత



చురుకుగా మారి, నకిలీ ప్రశ్నపత్రాల లీకేజీ ఆరోపణలు, క్లిక్‌బైట్ కంటెంట్, ధృవీకరించని సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులలో భయాందోళనలు, ఆందోళన, గందరగోళాన్ని రేకెత్తిస్తాయని అధికారులు గుర్తించారని తెలిపారు. ఇలాంటి అనేక లింకులు, తప్పుడు సమాచారాన్ని విస్తరింపజేయడానికి రూపొందించిన ఆటోమేటెడ్ బాట్‌లు, నకిలీ గ్రూపులకు వినియోగదారులను మళ్లిస్తున్నాయని వారు స్పష్టం చేశారు.

ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అందించిన సమాచారం ప్రకారం, పరిమిత సంఖ్యలో ఫోన్ నంబర్ల ద్వారా అనేక అనుమానాస్పద ఛానెళ్లు పనిచేస్తున్నాయి. ఇది సమన్వయంతో, వ్యవస్థీకృతంగా జరుగుతున్న కార్యకలాపాలను సూచిస్తోంది.

ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తూ, శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ఇలాంటి నెట్‌వర్క్‌లపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షలకు ముందు తప్పుడు సమాచారం, ప్రచారం, భయాందోళనలను వ్యాప్తి చేసే ఛానెళ్లను ముందుగానే గుర్తించి, బ్లాక్ చేసి, తొలగించాలని ఆయన సూచించారు.

తప్పుడు సమాచారాన్ని వేగంగా అరికట్టడానికి, పరీక్షా వ్యవస్థ సమగ్రతను కాపాడటానికి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు విద్యా మంత్రిత్వ శాఖ, ఎన్‌టిఎ, చట్ట అమలు సంస్థలతో సమన్వయంతో పనిచేయాలని మంత్రి నొక్కి చెప్పారు.

తప్పుడు కథనాల నుండి విద్యార్థులను కాపాడటం, పరీక్షా ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత గల అంశమని ధర్మేంద్ర ప్రధాన్ పునరుద్ఘాటించారు.

## సీఏఏ జూరా పరిధిలోకి రాని ప్రతి ఒక్కరూ చొరబాటుదారులే

భారత్–బంగ్లాదేశ్ సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం కోసం బీఎస్‌ఎఫ్‌కు తొలి విడతగా 27 కిలోమీటర్ల భూమిని బదిలీ చేస్తున్నట్లు బంగాల్ సీఎం సువేందు అధికారి తెలిపారు. సరిహద్దు నిర్వహణను బలోపేతం చేసేందుకు బీఎస్‌ఎఫ్‌నకు ఎక్కడ భూమి అవసరమవుతుందో వాటిని అప్పగించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. బీఎస్‌ఎఫ్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ మీటింగ్‌లో మాట్లాడిన సువేందు అధికారి గత ప్రభుత్వ ఓటు బ్యాంకు రాజకీయాలు వల్ల భూమి బదిలీ నిలిచిపోయిందని ఆరోపించారు. బంగాల్ రాష్ట్రం బంగ్లాదేశ్‌తో సుమారు 2,200 కిలోమీటర్ల మేర అంతర్జాతీయ సరిహద్దును పంచుకుంటోందని, అందులో 1,600 కిలోమీటర్ల మేర మాత్రమే కంచె నిర్మాణం పూర్తయిందని చెప్పారు. మిగిలిన 600 కిలోమీటర్ల సరిహద్దు ప్రాంతం ఇప్పటికీ ఎలాంటి కంచె లేకుండా అలాగే ఉండిపోయిందన్నారు. జాతీయ భద్రతతో ముడిపడి ఉన్న సరిహద్దు మౌలిక సదుపాయాల కల్పనలో కేంద్రానికి మమతా ప్రభుత్వం సహకారం అందించలేదని మండిపడ్డారు. రాష్ట్రంలోకి అక్రమ వలసలు, చొరబాట్లను నిరోధించేందుకు తమ ప్రభుత్వం సరికొత్త, అత్యంత కఠినమైన విధానాన్ని అమలులోకి తెచ్చిందని ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్ర పోలీసులు పట్టుకునే చొరబాటుదారులను నేరుగా బీఎస్‌ఎఫ్‌కు అప్పగించే నిబంధనను ఇప్పుడు కచ్చితంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ విషయమై గత ఏడాదే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి లేఖ రాసినప్పటికీ, గత టీఎంసీ ప్రభుత్వం ఈ ముఖ్యమైన నిబంధనను తొక్కేసిందని దుయ్యబట్టారు. పౌరసత్వ సవరణ చట్టం పరిధిలోకి రాని ప్రతి ఒక్కరినీ చొరబాటుదారులుగానే పరిగణిస్తామని, వారిని తిరిగి సొంత దేశాలకు పంపిస్తామని సీఎం సువేందు అధికారి ప్రకటించారు.

## పేదలకు ఉచిత వైద్యం తప్పనిసరి..

ఢిల్లీలో పేదల ఆరోగ్య హక్కును కాపాడటంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది..ప్రభుత్వ రాయితీలు, అనుకూల భూములపై నిర్మించిన ప్రైవేట్ ఆసుపత్రులు పేదలకు ఉచిత వైద్య సేవలు అందించాలని సుప్రీం కోర్టు మరోసారి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. 2018లో



ఇచ్చిన తీర్పును అమలు చేయడంలో విఫలమవుతున్న ఆసుపత్రులపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది..నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.ప్రభుత్వం నుంచి తక్కువ ధరకు భూములు పొందిన ఆసుపత్రులు పేద రోగులకు 10% ఇన్‌పేషెంట్ బెడ్స్ , 25% అవుట్‌పేషెంట్ సేవలు పూర్తిగా ఉచితంగా అందించాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇందులో మందులు, పరీక్షలు, శస్త్రచికిత్సలు, హాస్పిటల్ ఛార్జీలు అన్నీ ఉచితంగా ఉండాలని పేర్కొంది.. మురికివాడల సమీపంలో ఆసుపత్రులు నిర్మించుకుని, పేదలకు వైద్యం అందించడంలో వెనకడుగు వేయడం సరికాదని సుప్రీంకోర్టు పేర్కొంది. సామాన్యులకు వైద్యం అందని ద్రాక్ష కావొద్దు అని కోర్టు గట్టిగా చెప్పింది.నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సుప్రీం కోర్టు హెచ్చరిక జారీ చేసింది. ఈ తీర్పు దేశవ్యాప్తంగా ఉన్న వందలాది ప్రైవేట్ ఆసుపత్రులపై తీవ్ర ప్రభావం చూపనుంది.

**ఢిల్లీ ఆసుపత్రుల్లో ఏం జరిగిందంటే ?:**

ఢిల్లీలోని ప్రైవేట్ ఆసుపత్రులలో ఆర్థికంగా బలహీన వర్గాల వారికి ఉచిత చికిత్సను అమలు చేయడానికి ప్రామాణిక కార్యాచరణ విధానం రూపొందించాలని ఢిల్లీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశించింది..గతంలో ధిక్కార నోటీసులు జారీ చేసిన 51 ఆసుపత్రులలో కేవలం 4 మాత్రమే నిబంధనలను పాటిస్తున్నాయని కోర్టు పేర్కొంది.రాయితీతో ప్రభుత్వ భూములపై నిర్మించిన ఢిల్లీలోని ప్రైవేట్ ఆసుపత్రులలో ఆర్థికంగా బలహీన వర్గాల (జుఔా) రోగులకు ఉచిత చికిత్సను అందించాలని ఆదేశించిన తన 2018 తీర్పును సమర్థవంతంగా అమలు చేయడానికి, ఒక ప్రామాణిక కార్యాచరణ విధానం (ఞుఞా) రూపొందించడం కోసం ప్రభుత్వ అధికారులు, భూ యాజమాన్య సంస్థలు ప్రైవేట్ ఆసుపత్రులతో కూడిన ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.గతంలో ఆదేశాలు జారీ చేసినప్పటికీ, అనేక ఆసుపత్రులు నిబంధనల పాటింపు అఫిడవిట్లను దాఖలు చేయడంలో విఫలమయ్యాయని, బలహీన వర్గాల రోగులకు 10% ఖూణ (ఇన్‌పేషెంట్ డిపార్ట్‌మెంట్ -- ఇక్కడ రోగిని 24 గంటలు లేదా అంతకంటే ఎక్కువ ఆసుపత్రిలో చేర్చుతారు), 25% ూణ చికిత్సను ఉచితంగా అందించాలనే నిబంధనను ఉల్లంఘించినట్లు జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా జస్టిస్ ఎన్.వి. అంజరియాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది.ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనల పాటించడం పై ఒక నివేదికను సిద్ధం చేయడానికి న్యాయస్థానం గతంలో సీనియర్ న్యాయవాది సంజయ్ జైన్ న్యాయవాది నినాద్ లాడ్‌లను అమీసీ క్యూరీలుగా నియమించింది. బలహీన వర్గాల ప్రజలకు (జుఔా) ఉచిత చికిత్స అందించాలన్న న్యాయస్థానం యొక్క 2018 తీర్పును ఉల్లంఘించినందుకు ధిక్కార నోటీసులు జారీ చేయబడిన 51 ఆసుపత్రులతో పాటు, అమికస్ క్యూరీ మే 10, 2026న సుప్రీంకోర్టు కు ఒక నివేదికను సమర్పించారు. ఢిల్లీ అర్బన్ షెల్టర్ ఇంప్రూవ్‌మెంట్ బోర్డ్ , ఐణూ అధీకృత కాలనీల వద్ద మురికివాడలు, బస్తీల వద్ద ఆసుపత్రులలో చికిత్స పొందడానికి వెళ్ళే వారి డేటా ఆధారంగా నివేదిక రూపొందించారు.

**సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించిన ఆసుపత్రులు:**

సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించినట్లు తేలిన 51 ఆసుపత్రులలో, మాక్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రైమస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వెంకటేశ్వర్ హాస్పిటల్, విమ్హాన్స్ హాస్పిటల్ మూల్‌చంద్ హాస్పిటల్ అనే ఆరు ఆసుపత్రులు మినహా, మిగిలినవన్నీ నిబంధనల పాటింపు అఫిడవిట్‌ను దాఖలు చేశాయి. 51 ఆసుపత్రులలో, అమర్ జ్యోతి ఆసుపత్రి, భగవతి ఆసుపత్రి, వేణు ఐ ఇన్‌స్టిట్యూట్, జివోదయ ఆసుపత్రి అనే నాలుగు ఆసుపత్రులు మాత్రమే కోర్టు తీర్పును పాటించినట్లు తేలింది. అమికస్ క్యూరీ నివేదికను పరిగణనలోకి తీసుకున్న కోర్టు, ఉచిత చికిత్స ఆదేశాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి సమన్వయంతో కూడిన సంస్థాగత చర్య అవసరమని పేర్కొంది..దీనికోసం పలు అధికార వర్గాలు, భాగస్వాములతో ఒక సంయుక్త సమావేశం నిర్వహించాలని ఆదేశించింది.

## అది అసాంఘిక శక్తుల పనే కుట్రపూరితంగానే రైళ్లలో అగ్నిప్రమాదాలు

ఇటీవలి రైళ్లలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలపై రైల్వే శాఖ బుధవారం కీలక ప్రకటన విడుదల చేసింది. కుట్రపూరిత విద్రోహ చర్యల కారణంగానే ఆ ప్రమాదాలు జరిగాయని తెలిపింది. పలు ఘటనల్లో అసాంఘిక శక్తుల ప్రమేయం ఉందని దర్యాప్తులో తేలిందని వెల్లడించింది. మే 19న (మంగళవారం) మధ్యాహ్నం దాదాపు 3.45 గంటలకు బంగాల్‌లోని హౌరా స్టేషన్‌లో ఆగి ఉన్న మిథిలా ఎక్స్‌ప్రెస్‌లోని ఒక బోగీలో మంటలు చెలరేగిన విషయాన్ని రైల్వేశాఖ గుర్తుచేసింది. వెంటనే రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్), ఫోరెన్సిక్ టీమ్స్ తనిఖీలు చేపట్టగా, ఆ బోగీలోని టాయిలెట్‌లో పెట్రోలుతో తడిపిన సగం కాలిన గుడ్డ ముక్క లభించిందని తెలిపింది. మొత్తం రైల్వే సిబ్బంది చురుగ్గా స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చి పెద్ద ప్రమాదాన్ని నివారించారని రైల్వేశాఖ పేర్కొంది. కొంతమంది అసాంఘిక శక్తులు ప్రయాణికుల భద్రతకు ముప్పు కలిగించడానికి, రైల్వే వ్యవస్థలో భయాందోళనలు, గందరగోళాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తున్నట్లు ప్రాథమిక పరిస్థితులు సూచిస్తున్నాయని రైల్వేశాఖ వెల్లడించింది. ఆర్‌పీఎఫ్, సంబంధిత దర్యాప్తు సంస్థలు ఈ విషయాలన్నింటిపై లోతైన దర్యాప్తు చేస్తున్నాయని చెప్పింది. గత వారం రోజుల వ్యవధిలో రాజస్థాన్‌లోని అమరపుర స్టేషన్ సమీపంలో, మధ్యప్రదేశ్ పరిధిలోని కోట రైల్వే డివిజన్‌లో, బిహార్‌లోని ససారం రైల్వే స్టేషన్‌లో, బంగాల్‌లోని హౌరా స్టేషన్‌లో రైళ్లలో జరిగిన నాలుగు అగ్నిప్రమాద ఘటనలను తాజా ప్రకటనలో రైల్వేశాఖ ప్రస్తావించింది. ఈ సంఘటనలను తాము చాలా తీవ్రంగా పరిగణిస్తున్నామని, ప్రతి ఘటనలోనూ ఆర్‌పీఎఫ్ లోతైన దర్యాప్తును నిర్వహిస్తోందని తెలిపింది. రాజస్థాన్‌లోని అమరపుర స్టేషన్ సమీపంలో రైలుబోగీలోని పరుపు, సామగ్రికి నిప్పు పెట్టినట్లు ఆరోపణలు వచ్చాయని పేర్కొంది. బంగాల్‌లోని హౌరా స్టేషనులో అగ్నిప్రమాదానికి గురైన రైలు బోగీలోని టాయిలెట్ నుంచి పెట్రోలులో తడిపిన వస్త్రాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారని చెప్పింది.

# విద్యారంగ పెట్టుబడులకు ఎఫ్ఆర్బీఎం మినహాయింపు ఇవ్వండి

-మొదటిపేజీ తరువాయి

డిప్యూటీ సీఎం, ఆర్థిక వ్యవహారాల శాఖ ఆమోదిత ప్రాజెక్టులకు ఎఫ్ఆర్బీఎం పరిమితి మినహాయింపు కోరారు.



**కేంద్రానికి కృతజ్ఞతలు**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన డిప్యూటీ సీఎం, తెలంగాణ అభివృద్ధి, విద్యా రంగంలో భారీ పెట్టుబడులు, మూలధన వ్యయాలకు అదనపు ఆర్థిక సహాయం కోరారు. ఎస్ఏఎస్‌సీఐ కింద రూ.5,000 కోట్ల ప్రత్యేక సహాయం, విద్యారంగ పెట్టుబడులకు ఎఫ్?ఆర్?బీఎం మినహాయింపు ఇవ్వాలని విన్నవించారు. సాస్కీ కింద తెలంగాణకు అదనంగా రూ.5,000 కోట్ల ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా రాష్ట్రాలకు 50 ఏళ్ల వడ్డీ లేని రుణాల రూపంలో అందిస్తున్న సహకారానికి తెలంగాణ ప్రభుత్వం తరపున ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

**సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు**

2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి ఇప్పటికే రూ.4, 208 కోట్లు మంజూరైన విషయాన్ని ప్రస్తావించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు అవసరమని కేంద్ర మంత్రికి వివరించారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రాల్లో తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అయినప్పటికీ 2014 నుంచి 2023 మధ్య ప్రత్యేక ప్రయోజన సంస్థలు (ఎస్?వీపీ) ద్వారా తీసుకున్న అప్పుల భారం, వాటి చెల్లింపుల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరిగిందని ఉప ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

**ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు**

అయినా విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో పెట్టుబడులు కొనసాగిస్తోందని ప్రస్తావించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు నిర్మలా సీతారామన్?కి తెలిపారు. జిల్లాల వారీగా కొత్త మెడికల్ కళాశాలలు, గ్రామీణ ఆరోగ్య సేవల విస్తరణ, విద్యా మౌలిక వసతుల బలోపేతం వంటి కార్యక్రమాలు సామాజిక సమానత్వంతో కూడిన సుస్థిర అభివృద్ధికి దోహదపడతాయని కేంద్రమంత్రికి వివరించారు.

**విద్యారంగ రూపాంతరానికి రూ.30,000 కోట్లు**

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ రూపాంతరానికి మొత్తం రూ.30,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళిక రూపొందించిందని ప్రస్తావించారు. ఇందులో రూ.21,000 కోట్లతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ క్యాంపస్‌ల నిర్మాణం, మరో రూ.9,000 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలు, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ప్రాజెక్టులపై సింగరేణి ఆసక్తి : కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. బొగ్గు గ్యాసిఫికేషన్ దిశగా సింగరేణి ముందడుగుకు కేంద్ర సహకారం కోరారు. కోల్ ఇండియా తరహాలో గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై సింగరేణి ఆసక్తి చూపుతోందని తెలిపారు. గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై సింగరేణి ఆసక్తి చూపుతోందని కిషన్‌రెడ్డికి భట్టి తెలిపారు. కొయ్యగూడెం బ్లాక్-3 కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్-2 మైనింగ్ లీజ్ అంశాలపై చర్చించారు.

# అంతర్జాతీయ స్థాయి సంస్థలు ఫ్యూచర్‌సిటీకి

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి ఆదేశించారు. హైదరాబాద్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఫ్యూచర్ సిటీలో భూముల కేటాయింపు, పరిశ్రమల ఏర్పాటుపై మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. నెట్ జీరో సిటీ తరహాలో డిజైన్లు ఉండాలని రాజీపడవద్దని సీఎం స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి నగరాలను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. మౌలిక సదుపాయాలు కల్పించిన తర్వాతే భూములు కేటాయించాలని వెల్లడించారు. అంతర్జాతీయస్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో ప్రజా ప్రతినిధులు, సివిల్ సర్వీసెస్ అధికారులు, జర్నలిస్టులకు 500 ఎకరాలు కేటాయించనున్నట్లు సీఎం ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్ ఫ్యూచర్ సిటీ వచ్చేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ప్రధాని నరేంద్ర మోదీని కలిసి కోరుతామని తెలిపారు.

**ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలి**

జూన్‌లో ఫ్యూచర్ సిటీ ఇండ్రస్టియల్ పార్క్‌లో పరిశ్రమలకు శంకుస్థాపన జరిగేలా చూడాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. భూములు కేటాయించిన వెంటనే నిర్మాణాలు మొదలు పెట్టాలనే నిబంధన విధించాలని తెలిపారు. పెట్టుబడుల ఆకర్షణ కోసం ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇందుకోసం ఆకర్షణీయమైన లోగో, వెబ్ సైట్, ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారు.

**1500 ఎకరాల్లో డేటా సిటీ ఏర్పాటు**

తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారి కోసం ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థని రూపొందించాలన్న రేవంత్ రెడ్డి గ్రూప్-1 స్థాయి అధికారిని ఎస్కార్ట్ ఆఫీసర్‌గా నియమించే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. తమిళనాడు, గుజరాత్ పారిశ్రామిక విధానాన్ని అధ్యయనం చేయాలని అధికారులకు చెప్పారు. బుల్లెట్ ట్రైన్ కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశించారు. ఫ్యూచర్ సిటీలో 1500 ఎకరాల్లో డేటా సిటీ ఏర్పాటు చేయాలని, నీటి అవసరాల కోసం ఎస్టీపీలను వినియోగించాలని సూచించారు. జీసీసీలు, డేటా సెంటర్ల కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రహదారుల సమీపంలోని ప్రభుత్వ భూములు గుర్తించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ద్వితీయ శ్రేణి నగరాల్లో గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ల ఏర్పాటు కోసం పాలసీ రూపొందించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలన్నీ 3 నెలల్లో టీ-ఫైబర్‌కు కనెక్ట్ కావాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ

హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణకు ముందడుగు పడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50 శాతం చొప్పున ఖర్చు చేసే ప్రాతిపదికన ముందుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ప్రకటించారు. మూసీ ప్రక్షాళనకు కేంద్రం సహకరిస్తుందని, అమృత్ 2.ా పథకం కింద రూ.3 వేల 975 కోట్లతో 39 ఎస్టీపీలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. దిల్లీలో జరిగిన సమావేశంలో హైదరాబాద్‌లో ప్రజా రవాణా, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల ప్రాజెక్టులపై సమీక్షించినట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.

**కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బంది లేదు**

హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణ, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలపై దిల్లీలో కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, కిషన్‌రెడ్డి సమీక్షించారు. సమావేశ వివరాలను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టుపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎల్? అండ్ టీ సంస్థ నుంచి మెట్రో రైల్‌ను ఇటీవలే టేకోవర్ చేసుకుంది. ఈ నేపథ్యంలో రెండో దశ పనులకు సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్? (డీపీఆర్), ఇతర సాంకేతిక వివరాలు అందిన తర్వాత కేంద్ర ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించి తదుపరి నిర్ణయం తీసుకుంటుందని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ తెలిపారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50 శాతం చొప్పున ఖర్చు చేసే ప్రాతిపదికన ముందుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 162 కిలోమీటర్ల మేర మెట్రో రెండో దశ విస్తరణకు ప్రతిపాదనలు సమర్పించిందని, సానుకూలంగా పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని మనోహర్‌లాల్ ఖట్టర్ వెల్లడించారు.

**కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం**

హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనపైనా సమావేశంలో చర్చించారు. అమృత్ 2.ా పథకంలో భాగంగా మూసీ నదిలో కలుస్తున్న మురుగు నీటిని శుద్ధి చేసేందుకు మొత్తం 39 సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను (ఎస్టీపీ)లను మంజూరు చేశామని, ఈ ప్రాజెక్టు కోసం రూ.3 వేల 975 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఖట్టర్ చెప్పారు. 39 ఎస్?టీపీల ద్వారా రోజుకు 972 మిలియన్ లీటర్ల మురుగు నీటిని శుద్ధి చేసే సామర్థ్యం వస్తుందన్నారు. శుద్ధి చేయని మురికి నీరు నేరుగా మూసీ నదిలో కలవకుండా ఎస్?టీపీలతో నిరోధించవచ్చన్నారు. మూసీ నది పరిరక్షణతో పాటు నగర పారిశుద్ధ్య మెరుగుదలకు ఇది ఎంతో దోహదం చేస్తుందని ఖట్టర్ తెలిపారు. హైదరాబాద్ మహానగర అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందని అన్నారు. హైదరాబాద్ ప్రజల తరపున కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌కు కృతజ్ఞతలు తెలిపినట్లు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# జలమండలిలో అవినీతి జలగలు!

-మొదటిపేజీ తరువాయి

మార్చింది. ఈ ఘటనతో జలమండలిలో సంవత్సరాలుగా కొనసాగుతున్న అవినీతి వ్యవస్థపై మరోసారి చర్చ మొదలైంది.




**కుర్చీ వదలరు**

జల మండలిలో నిర్మాణాలు, అభివృద్ధి పనులన్నింటినీ పర్యవేక్షించే ప్రత్యేక ప్రాజెక్టుల విభాగం ఉంది. ఈ విభాగంలో ఒకసారి పోస్టింగ్ వచ్చిన అధికారులు పదవీ విరమణ వరకు అక్కడే కొనసాగడం సాధారణంగా మారిందని ఉద్యోగ వర్గాలు చెబుతున్నాయి. మేనేజర్‌గా చేరిన అధికారులు ఉన్నత పదవులకు ఎదిగినా, అదే విభాగంలో కొనసాగుతుండటం అనుమానాలకు తావిస్తోంది. ఒకేచోట చాలా కాలం పని చేయడం వల్ల వ్యవస్థలో పారదర్శకత తగ్గి, అవినీతికి అవకాశాలు పెరుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**ప్రాజెక్టుల్లో అంచనాల పెంపు ఆరోపణలు**

జలమండలిలో ప్రతి సంవత్సరం రూ.వందల కోట్ల విలువైన నిర్మాణాలు, అభివృద్ధి పనులు జరుగుతుంటాయి. ఈ పనుల్లో అంచనాలను కృత్రిమంగా పెంచడం, అత్యవసర పనుల పేరిట ఒకే పనులను పలుమార్లు చూపించడం, పనులు చేయకుండానే బిల్లులు చెల్లించడం వంటి ఆరోపణలు చాలా కాలంగా వినిపిస్తున్నాయి. భారీ ప్రాజెక్టుల్లో పనుల నాణ్యత కంటే కాంట్రాక్టుల విలువపై ఎక్కువ దృష్టి పెడుతున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఫలితంగా ప్రజా ధనం దుర్వినియోగమవుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ఎస్టీపీ నిర్మాణాల్లో ప్రశ్నలు**

హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం మురుగు నీటి శుద్ధి కేంద్రాలైన ఎస్టీపీల నిర్మాణం విస్తృతంగా కొనసాగుతోంది. ఈ పనులను పర్యవేక్షించే బాధ్యత ప్రాజెక్టుల విభాగంపై ఉంది. ఇటీవల ఏసీబీకి చిక్కిన జీఎం కుమార్ కూడా అనేక ఎస్టీపీ పనులను పర్యవేక్షించినట్లు సమాచారం. దీంతో ఈ నిర్మాణాల నిర్వహణ, ఖర్చుల అంచనాలు, కాంట్రాక్టుల కేటాయింపులపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి.


**ఓఅండ్ఎం విభాగంలోనూ అవినీతి ఆరోపణలు**

ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ విభాగంలో కూడా అవినీతి ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఇంటి నీటి కనెక్షన్ల నుంచి కమర్షియల్ కనెక్షన్ల వరకు డబ్బులు చెల్లించకపోతే పనులు ముందుకు కదలవని బాధితులు ఆరోపిస్తున్నారు. అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాలకు అవసరమైన ఫీజుబిలిటీ ధ్రువపత్రాల కోసం భారీ మొత్తాలు వసూలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. డబ్బులు చెల్లించని దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

**పారదర్శకతపై పెరుగుతున్న ప్రశ్నలు :** జలమండలి వంటి ప్రజలకు అత్యవసర సేవలు అందించే సంస్థలో అవినీతి ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోంది. నీటి సరఫరా వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలంటే పారదర్శకత, అధికారుల బదిలీ విధానంలో మార్పులు, కఠిన పర్యవేక్షణ అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. తాజా ఏసీబీ దాడులతో మరిన్ని అక్రమాలు వెలుగులోకి వస్తాయా అనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది.

# అమెరికాలో కిలో మామిడి రూ.1900

**హైదరాబాద్ :** మధ్య ఆసియా ప్రాంతంలో యుద్ధం కారణంగా భారత్ పై ప్రభావం పడుతోంది. ఈ తరుణంలో డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ పడిపోతుంది. దీంతో అమెరికాలోని కొన్ని వస్తువుల సేవలు భారతీయులకు ప్రియంగా మారాయి. కానీ ఈ సమయంలో భారత జాతీయ పండు అమెరికాలో సంచలనం సృష్టిస్తోంది. అక్కడివారు మామిడి పండ్లకు పడిపోయి ఎగబడి కొంటున్నారు. దీంతో భారత్ లోని మామిడి పండ్లు అమెరికాలో కిలో రూ. 1900 తో విక్రయిస్తున్నారు. హైదరాబాద్ లో కిలో మామిడికి రూ. 100 నుంచి రూ.200 ఉండగా.. అమెరికాలో డిమాండ్ ఎందుకు పెరిగింది? పూర్తి వివరాలు మీకోసం..భారతీయుల భావోద్వేగాలతో ముడిపడి ఉన్న మామిడి పండ్లు ఇప్పుడు అమెరికా మార్కెట్‌లో కొత్త చరిత్ర సృష్టిస్తున్నాయి. ఒకప్పుడు అమెరికాలోని కొన్ని భారతీయ కిరాణా దుకాణాల్లో మాత్రమే కనిపించిన భారత మామిడిపండ్లు, ఇప్పుడు ప్రపంచ ప్రఖ్యాత రిటైల్ చైన్ స్టోర్లలో కూడా అందుబాటులోకి రావడం విశేషం. ముఖ్యంగా అమెరికాలో అతిపెద్ద హోల్‌సేల్ రిటైల్ సంస్థలలో ఒకటైన కాస్టోకు స్టోర్లలో భారత మామిడిపండ్లు విక్రయించడం భారత వ్యవసాయ రంగానికి పెద్ద గుర్తింపుగా భావిస్తున్నారు.అమెరికా మార్కెట్‌లో భారత మామిడిపండ్లకు పెరుగుతున్న డిమాండ్ చూస్తే ఆశ్చర్యం కలగక మానదు. ముఖ్యంగా గుజరాత్‌కు చెందిన ప్రసిద్ధ కేసర్ మామిడిపండ్లు అక్కడ భారీ ధరలకు అమ్ముడవుతున్నాయి. కాస్ట్‌కో వెబ్‌సైట్‌లో ఒక కిలో కేసర్ మామిడి ధర సుమారు 20 డాలర్లుగా నమోదైంది. అంటే భారత కరెన్సీ ప్రకారం దాదాపు రూ.1,900కు పైగా అవుతుంది. భారత్‌లో సాధారణంగా రూ. 100 నుంచి రూ. 200 వరకు అందుబాటులో ఉండే మామిడి పండ్లు విదేశాల్లో విలాసవంతమైన ఫలాలుగా మారిపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ఈ విజయానికి వెనుక భారత దౌత్యపరమైన ప్రయత్నాలు కూడా కీలక పాత్ర పోషించాయి. అమెరికాలోని సియాటిల్‌లో భారత కాన్సుల్ జనరల్‌గా పనిచేస్తున్న ప్రకాష్ గుప్తా భారత మామిడిపండ్లను ప్రధాన అమెరికన్ రిటైల్ మార్కెట్లలో ప్రవేశపెట్టేందుకు ప్రత్యేక కృషి చేసినట్లు వెల్లడించారు. ఆయన దీనిని 'మామిడి దౌత్యం'గా అభివర్ణించడం ఆసక్తికరంగా మారింది. భారతీయ ఉత్పత్తులకు అమెరికన్వినియోగదారుల్లో విశ్వాసం పెంచేందుకు ఏడాది కాలంగా నిరంతర ప్రయత్నాలు చేసినట్లు తెలిపారు.భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద మామిడి ఉత్పత్తిదారుగా కొనసాగుతోంది. ప్రపంచ మొత్తం మామిడి ఉత్పత్తిలో దాదాపు 45 నుంచి 50 శాతం వరకు భారత్ నుంచే వస్తుందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. మహారాష్ట్రలో పండే అల్ఫోన్సో, గుజరాత్ కేసర్, ఆంధ్రప్రదేశ్ బంగినపల్లి, ఉత్తరప్రదేశ్ దసరి, లంగ్రా వంటి రకాల మామిడిపండ్లు అంతర్జాతీయ మార్కెట్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించాయి. రుచి, సువాసన, తీపి కారణంగా భారత మామిడి పండ్లకు విదేశాల్లో భారీ ఆదరణ లభిస్తోంది.అమెరికాకు మామిడిపండ్ల ఎగుమతి అంత సులభమైన ప్రక్రియ కాదు. అక్కడి ఆహార భద్రతా ప్రమాణాలు చాలా కఠినంగా ఉంటాయి. పండ్లను ప్రత్యేక హాట్ వాటర్ ట్రీట్‌మెంట్, రేడియేషన్ ప్రాసెసింగ్ వంటి విధానాల ద్వారా శుద్ధి చేసిన తర్వాతే ఎగుమతికి అనుమతి ఇస్తారు. అలాగే పండ్లు చెడిపోకుండా కోల్డ్ చైన్ వ్యవస్థ ద్వారా వేగంగా రవాణా చేయాల్సి ఉంటుంది. ఈ మొత్తం ప్రక్రియ ఖర్చుతో కూడుకున్నదే అయినా, పెరుగుతున్న డిమాండ్ కారణంగా ఎగుమతిదారులు ముందుకు వస్తున్నారు.



# జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో కిషోర బాలికలకు ప్రత్యేక శిబిరం ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ గారు...






**జమ్మికుంట మే 20 అక్షర రేఖ** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కిశోర బాలికలకు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంను జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ గారు కిషోరా బాలికలకు మెప్మా,వావిలాల ప్రాథమిక వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యులు చందన కిషోరా బాలికలకు పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి,డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ శ్రవణ్ కుమార్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ 15-18 సంవత్సరాలు ఉన్న కిషోరా బాలికలకు హిమోగ్లోబిన్, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. బాలికలు విధిగా పౌష్టికమైన ఆహారం తీసుకోవాలన్నారు. బాలికలకు ఎటువంటి సందేహాలు ఉన్న నేటి నుండి ఈ నెల 23వ తేదీ వరకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి పరీక్షలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్తీ ఆఫీసర్ మొలుగు చందన హెల్త్ సూపర్ వైజర్ అరుణ, కొండపాక సదానందం హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏ ఎన్ ఎం రాధ, మెప్మా సి.ఎల్.అర్పిలు జ్యోతి, అర్పిలు, ఆశ వర్కర్లతో పాటు కిషోరా బాలికలు పలువురు పాల్గొన్నారు...

## ఖమ్మం ఖిల్లాలో ఘనంగా హెరిటేజ్ వాక్ నిర్వహణ...

జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యాటక ఉత్సవాలు

ఖిల్లా చారిత్రక ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పన

పర్యాటక అభివృద్ధికి హెరిటేజ్ కార్యక్రమాలు దోహదం చేస్తాయి

జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హెరిటేజ్ వాక్ విజయవంతం




**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మే 20:** ఖమ్మం ఖిల్లాలో హెరిటేజ్ వాక్ కార్యక్రమం ఘనంగా నిర్వహించామని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం ఖమ్మం ఖిల్లాలో నిర్వహించిన హెరిటేజ్ వాక్ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 18 నుండి మే 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పర్యాటక ఉత్సవాల నేపథ్యంలో ఖమ్మం ఖిల్లా నుండి జాఫర్ బావి వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించామని తెలిపారు. ఖమ్మం ఖిల్లా మెట్లు వద్ద ప్రారంభమైన ఈ హెరిటేజ్ వాక్ ఖిల్లా పైభాగం వరకు కొనసాగి అనంతరం జాఫర్ బావి వరకు నిర్వహించా మనీ, విజయవంతంగా హెరిటేజ్ వాక్ పూర్తయిందనీ, కార్యక్రమంలో అనేక మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సహకారం అందించారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఖమ్మం ఖిల్లా చారిత్రక ప్రాముఖ్యతతో పాటు జిల్లాలోని పర్యాటక అభివృద్ధి అవకాశాలపై విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించామని తెలిపారు.పర్యాటక రంగ అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పర్యాటక ఉత్సవాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్ నాయక్, టూరిజం శాఖ సిబ్బంది జె. చంద్రశేఖర్ ఆజాద్, హెరిటేజ్ విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యంత్రాలను ఉద్యోగులు వినియోగించుకోవాలి

-ఇన్చార్జి ఎస్ ఓటు జిఎం ఉమాకాంత్



**రెబ్బెన, ( అక్షర రేఖ) :** సింగరేణి స్థితి గతులపై ఉద్యోగులకు అవగాహన కల్పించేందుకు సంస్థ చేపట్టిన మల్టీ డిపార్ట్మెంట్ కమిటీ సమావేశాలు బుధవారం గోలేటి సి హెచ్ పి లో మొదటి , రెండవ షిఫ్ట్ లలో కొనసాగాయి. మల్టీ డిపార్ట్మెంట్ కమిటీ అధికారులు ,అన్ని విభాగాల అధిపతులకు సింగరేణి సంస్థ గతంలో సాధించిన ప్రగతి, భవిష్యత్ కార్యాచరణ, ఉద్యోగులు, మహిళ ఉద్యోగులు ,యంత్రాల వినియోగం పై పవర్ పాయింట్ ప్రసేంటేషన్ ద్వారా సిహెచ్ పి ఉద్యోగులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎం డి టి కన్వీనర్ ఇంచార్జి ఎస్ ఓ టు జి ఎం ఎన్ ఉమాకాంత్ మాట్లాడుతూ..సంస్థ గతంలో సాధించిన లక్ష్యాలు, భవిష్యత్ లో లక్ష్యాల సాధనకు ఉద్యోగుల పనితీరు ఎలా ఉండాలో వివరించారు. యంత్రాల వినియోగాన్ని పెంచాలని ఉద్యోగులకు సూచించారు. ఉత్పత్తి,ఉత్పాదకత పెంపు కోసం ఉద్యోగుల నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి, ఏరియా ఇంజినీర్ కృష్ణ మూర్తి, డి జి ఎం(ఐ ఈ డి) ఉజ్వల్ కుమార్ బెహారా, సిహెచ్ పి హెచ్ ఓ డి కోటయ్య, ఏఐటియుసి పిట్ కార్యదర్శి రామయ్య అన్ని విభాగాల హెచ్ ఓ డి లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై జాప్యం తగదు

సమస్యలను ఇకనైనా పరిష్కరించండి

రాష్ట్ర ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్

రాష్ట్ర కేబినెట్ లో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి

**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మే 20:** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను ఈనెల 23న జరిగే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో చర్చించి పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన రెండేళ్ళలో దాదాపు ముప్పై సార్లు మంత్రివర్గ సమావేశాలు జరిగాయని, కానీ ఇంతవరకు ఏ ఒక్క మంత్రివర్గ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చ జరపలేదని అన్నారు. కనీసం రేపు జరగబోయే మంత్రివర్గ సమావేశంలోనైనా జర్నలిస్టు ప్రధాన సమస్యలపై చర్చించి సమస్యలను పరిష్కరించాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళయినా.. ఇంతవరకు కొత్త అక్రెడిటేషన్ కార్డుల ప్రక్రియ పూర్తికాలేదని, జీవో 252 జారీ చేసిన గత నాలుగు మాసాల్లో మూడు సవరణలు ఆరు అభ్యంతాలు, కోర్టు కేసులతో అక్రెడిటేషన్ కార్డుల ప్రక్రియ నత్తనడకలా సాగుతుందని అన్నారు.జర్నలిస్టుల ఇళ్ళస్థలాల సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. హెల్త్ కార్డులు లేక అనేకమంది జర్నలిస్టులు ఆరోగ్య సమస్యలతో ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం లబించక ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న, మధ్య తరహా పత్రికలకు గత రెండేళ్లుగా ప్రభుత్వం జారీచేసిన అడ్వర్టైజ్మెంట్స్ బిల్లులు ఇవ్వలేదని, బిల్లుల బకాయిలు చెల్లించకపోగా, అడ్వర్టైజ్మెంట్స్ ఇవ్వడం కూడా ఆపేసారని ఆయన ధ్వజమెత్తారు. రెండేళ్లుగా బిల్లులు రాక అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని, చాలా పత్రికలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ళు జర్నలిస్టుల జీవితాలతో చెలగాటం ఆడిందని.. చిన్న, మధ్య తరహాపత్రికలను అణిచివేసిందని, ఈ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో వ్యవహరిస్తున్నదని మామిడి సోమయ్య విమర్శించారు. జర్నలిస్టుల సంక్షేమానికి కొత్త మీడియా పాలసీ చేస్తామని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళస్థలాలిస్తామని, అక్రెడిటేషన్ కార్డులు, ఆరోగ్య భీమా పథకం కార్డులు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్లుగా ఏదీ అమలు చేయలేదని అన్నారు. జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపకుండా సానుకూలంగా సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. రాష్ట్ర రాజధానిలో ఎటువంటి వివక్ష, వివాదం లేకుండా, సాంకేతికపరమైన సమస్యలు ఎదురుకాకుండా అర్హులైన జర్నలిస్టులందరికి త్వరితగతిన ఇళ్ళస్థలాలు6 కేటాయించాలని ఆయన కోరారు.

## రోడ్లు, భవనాల శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, సొసైటీ చైర్మెన్ వడ్లమూడి దుర్గాప్రసాద్

తారు రోడ్డు ,ల్యాండ్ ఈక్విటేషన్ గురించి ప్రతిపాదనలు అందించి వివరించిన గార్ల సొసైటీ చైర్మెన్ వడ్లమూడి దుర్గాప్రసాద్

అభివృధి కొరకు మరో 12 కోట్లు కేటాయించాలి అని కోరిన ఎమ్మెల్యే,సొసైటీ చైర్మెన్ మంజూరు చేస్తాను అని హామీ ఇచ్చిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**గార్ల,మే 20 (అక్షర రేఖ)** ఇల్లందు నియోజకవర్గం సభ్యులు కోరం కన్నయ్య బుధవారంరోజు హైదరాబాద్ లోని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి గార్ల మండలంలో లో కొనసాగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల పై మంత్రి మాట్లాడటం జరిగింది. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ సిఆర్ఎఫ్ పథకం కింద 20 కోట్ల రూపాయలతో గార్ల, రాంపురం మధ్య ఉన్న పాకాల ఏటిపై బ్రిడ్జి నిర్మాణం పనులు కొనసాగుతుండగా కురవి మండలం నుండి గుంద్రాతి మడుగు వరకు తారు రోడ్డు, ల్యాండ్ ఎక్విటేషన్,భూసేకరణ కొరకు మరో 12 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కోరుతూ ప్రతిపాదనలను మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అందించారు. దీంతో మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సానుకూలంగా స్పందించారు. మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య వెంటే ఉన్న గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ మంత్రి తో కలిసి మాట్లాడుతూ గార్ల, గుంద్రాతి మడుగు తారు రోడ్డు నిర్మాణం, ల్యాండ్ ఎక్విటేషన్ విషయం పై పూర్తి స్థాయిలో వివరించడం జరిగింది.దీనికి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే కోరం కనకయ్య,గార్ల సొసైటీ చైర్మెన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ పేర్కొన్నారు.

## జగిత్యాల ఘనంగా సప్తాహం



**జగిత్యాల, మే20, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల పట్టణములోని కృష్ణా నగర్ లోని ఉమా శంకర్ గార్డెన్స్ లో ప్రముఖ పౌరాణిక వేద పండితులు మంచిర్యాల వాస్తవ్యులు బహ్మ శ్రీ బుర్రా భాస్కర శర్మ గారిచే బుధవారం రోజుతో 3 వ రోజు సప్తాహన కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ మూడవ రోజున విష్ణు పురాణం, సామూహిక శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం, కలష నిత్యారాధన,నిర్వహకుల చేత అష్టోత్తర శతనామార్చన, సహిత, వ్యాస పీట ఆరాదన, తదుపరి బుర్ర భాస్కర శర్మ చే పురాణ అమృత వాక్కుల ప్రవచనం, ఎంతో అద్భుతంగా చెప్పారు.ఈ మూడవ రోజున కలశ నిత్యారాదన, అష్టోత్తర శతనామావలి కార్యక్రమాలు నిర్వహించారు ఈ పూజాదికా కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, శ్రీదేవి దంపతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ నాటి కార్య క్రమం లో నిర్వాహకులు, ఊటూరి అశోక్ బాబు, రమాదేవి, ఊటూరి ఓంకార్, నవత దంపతులు, సామాజిక కార్య కర్త తవుటు రాంచంద్రం,భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.ఈ ప్రవచన అనంతరం నిర్వాహకులు విచ్చేసినటు వంటి అతిథులు అందరికి ఆల్పాహారం,ప్రసాదాలు వితరణ చేశారు

## అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ' తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యునిగా చింతల శ్రీనివాస్



**జగిత్యాల,మే20, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నౌండ్ల సంతోష్ చారి సంఘ బలోపేతం, విశ్వకర్మ సమాజ సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని 69 మంది సభ్యులతో కూడిన నూతన రాష్ట్ర కమిటీని అధికారికంగా నియమిస్తున్నట్టు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా విశ్వకర్మ సమాజాన్ని ఒక తాటిపైకి తీసుకువచ్చి యువత, మహిళలు, మేధావులు , సామాజిక సేవకులను సంఘ నిర్మాణంలో భాగస్వాములను చేయడం ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. ?ఈ నూతన కమిటీలో జగిత్యాల జిల్లాకు సముచిత స్థానం దక్కింది. జిల్లాకు చెందిన చింతల శ్రీనివాసును రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ,అలాగే జగిత్యాల జిల్లా సలహాదారులుగా నియమించారు. తమ జిల్లా నేతకు రాష్ట్ర కమిటీలో కీలక బాధ్యతలు దక్కడంపై జగిత్యాల జిల్లా విశ్వకర్మ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.?ఈ రాష్ట్ర కమిటీ నియామకం విశ్వకర్మ సమాజంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని, నూతనంగా ఎంపికైన రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాస్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ వాసవి సేవ సమితి వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



**జగిత్యాల, మే20, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల పట్టణం లోని స్థానిక వైశ్య భవనంలో 2026 మే 20 బుధవారం రోజున శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి పునర్వాస నక్షత్రం సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంనకు పట్టణానికి చెందిన వావిలాల శేఖర్ రమాదేవి దంపతులు సహాయ సహకారలతో కార్యక్రమం ను విజయవంతం చేసారు.ఈ అన్న ప్రసాద కార్యక్రమంలో 300 మందికి పైగా అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవ సమితి సభ్యులు తదితరులు పాలుగొన్నారు.

## శిక్షణ కేంద్రంలో వసతులు రికార్డుల తనిఖీ..



**రెబ్బెన, (అక్షర రేఖ) :** బెల్లంపల్లి ఏరియా ఎంపిటిసి గనుల వృత్తి శిక్షణ కేంద్రాన్ని డి ఎం ఎస్ మైనింగ్ అశోక్ కుమార్ , డి డి ఎం ఎస్. మైనింగ్ కనకం ప్రేమ్ కుమార్ లు బుధవారం తనిఖీ చేశారు. శిక్షణ కేంద్రంలో వసతులు, నిర్వహిస్తున్న తరగతులు పర్యవేక్షించారు. రికార్డులను తనిఖీ చేశారు. అంతకు ముందు జనరల్ మేనేజర్ కార్యాలయంలో వారిని జిఎం ఎం విజయ భాస్కర రెడ్డి సన్మానించి పూల మొక్కను అందించారు. ఈ కార్యక్రమమలో ఖైరిగుర పిఓ మచ్చగిరి నరేందర్, ఇంచార్జి ఎస్ ఓ టు జి ఎం ఎన్ ఉమాకాంత్, ఎం వి టి సి మేనేజర్ మధుసుదన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# థియేటర్లో హాయిగా చూస్తూ ప్రేక్షకులు ఎంజాయ్ చేసేలా మా చిత్రం ఉంటుంది

**'పురుష:' నిర్మాత బత్తుల కోటేశ్వరరావు**

కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద బత్తుల సరస్వతి సమర్పణలో బత్తుల కోటేశ్వరరావు నిర్మించిన చిత్రం 'పురుష:'. ఈ మూవీతో పవన్ కళ్యాణ్ బత్తుల హీరోగా పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాకి వీరు వులవల దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్, సప్తగిరి, కసిరెడ్డి రాజ్ కుమార్, రాయంచ కొక్కుర, విషిక, హాసిని సుధీర్ ముఖ్య పాత్రలను పోషించారు. ఈ సినిమాను మే 22న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా నిర్మాత బత్తుల కోటేశ్వరరావు మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన సంగతులివే.. మీ నేపథ్యం గురించి చెప్పండి?దనా పేరు బత్తుల కోటేశ్వరరావు. మాది గుంటూరు జిల్లాలోని కారంపూడి. నాకు సినిమా ఫీల్డుతో ఎలాంటి సంబంధం లేదు. కానీ ఇక్కడకు వచ్చాక అందరూ ఎంతో సపోర్ట్ చేస్తున్నారు. ఈ ఇండస్ట్రీలోకి రావడం మంచి పరిణామంగా అనిపిస్తోంది. మీ అబ్బాయికి పవన్ కళ్యాణ్ అని పేరు పెట్టారు.. ఎందుకలా? 'గోకులంలో సీత' చూసిన తరువాత పవన్ కళ్యాణ్ గొప్ప స్థాయికి వెళ్తారని అనిపించింది. ఆ వయసులో నన్ను నేను ఆయనలో చూసుకున్నాను. ఆయన అభిమానిగా మారిపోయాను. నాకు కొడుకు పుడితే ఆయన పేరే పెట్టుకోవాలని అనుకున్నాను. అనుకున్నట్టుగానే మాకు 'తమ్ముడు' సినిమా టైంలో అబ్బాయి పుట్టాడు. ఆయన పేరు పెట్టాను. సినిమాల్లోకి రావాలన్న ఆలోచన ఎవరిది? సినిమా ఫీల్డ్ అంటే నాకు చాలా ఇష్టం. మా అబ్బాయికి సిగ్గు, బిడియం ఎక్కువ. హీరో అవ్వాలన్న నా కలని మా అబ్బాయి ద్వారా నెరవేర్చుకున్నాను. మా అబ్బాయికి ఉన్న సిగ్గు, బిడియం కూడా ఈ సినిమాల వల్ల పోతుంది. అందుకే మా కొడుకుని హీరోగా చేశాను. దర్శకుడితో ఉన్న పరిచయం గురించి చెప్పండి? వీరు గారితో సినిమా కంటే ముందు ఓ దర్శకుడితో సినిమా చేయాల్సి ఉంది. కానీ అది కుదరలేదు. ఆ తరువాత సతీష్ ముత్యాల గారు వీరు గారిని పరిచయం చేశారు. కథ చెప్పారు. నాకు బాగా నచ్చింది. మా కన్‌స్ట్రక్షన్ ఆఫీస్‌నే సినిమా ఆఫీస్‌గా మార్చాం. 'పురుష:'లో మీకు నచ్చిన పాయింట్స్ ఏంటండి? 'పురుష:' కథ చాలా బాగుంటుంది. ఆయన నెరేషన్ ఇచ్చిన తీరు కూడా డిఫరెంట్‌గా ఉంది. ఇందులోని లవ్ స్టోరీ నాకు చాలా నచ్చింది. ఈ మూవీ అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా ఉంటుంది. ఏదో ఒక భారీ సినిమా తీసేయాలనే కోరిక అయితే నాకు లేదు. మా అబ్బాయికి ఉన్న బిడియం, సిగ్గుని పోగొడితే చాలు అని నాకు అనిపించింది. డబ్బుల కోసం అయితే మూవీ తీయలేదు. లాభాలు ఆశించడం లేదు. 'పురుష:'లోని పాత్రల గురించి చెప్పండి? వీటీవీ గణేష్ గారి పాత్ర అందరినీ నవ్విస్తుంది. ఆయన మాకు ఎంతో సహకరించారు. డేట్స్ విషయంలో ఎంతో హెల్ప్ చేశారు. వెన్నెల కిషోర్ గారి వల్లే కథలో సంఘర్షణ వస్తుంది. సప్తగిరి అద్భుతంగా నటించారు. కసిరెడ్డి గారు చక్కగా నటించారు. మా హీరోయిన్లు అందంగా కనిపించడమే కాకుండా తెరపై చక్కగా నటించారు. అనంత శ్రీరామ్ గారి పాత్ర చాలా స్పెషల్‌గా ఉంటుంది. మా అబ్బాయి గురించి నేను చెప్పను. సినిమా చూసిన తరువాత ఆడియెన్స్ చెప్పాలి. 'పురుష:' మ్యూజిక్ గురించి చెప్పండి? మాకు శ్రవణ్ గారు మంచి మ్యూజిక్ ఇచ్చారు. మా కోసం కీరవాణి గారు కూడా ఓ పాట పాడారు. అది మా అదృష్టం. ఇప్పటికే మా సినిమాలోని పాటలకు మంచి స్పందన లభించింది. 'పురుష:'ను ఎన్ని థియేటర్లలో విడుదల చేస్తున్నారు? 'పురుష:' సినిమాని మొత్తంగా మూడు వందల థియేటర్లలో రిలీజ్ చేస్తున్నాం. మే 21 నుంచే రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్స్ వేస్తున్నాం. థియేటర్లో హాయిగా చూస్తూ ప్రేక్షకులు ఎంజాయ్ చేసేలా మా చిత్రం ఉంటుంది. ఈ జర్నీలో మీకు ఎప్పుడైనా ఎలాంటి ఇబ్బంది అయినా కలిగిందా? 'పురుష:' విషయంలో కారు డ్రైవర్లు, లైట్ మెన్స్ నుంచీ ప్రతీ ఒక్కరూ మాకు సహకరించారు. ఓ పది రూపాయలు మిగిల్చేలానే చూశారు. అంతే కానీ నన్ను ఎక్కడా పీడించి డబ్బులు వసూల్ చేసిన



దాఖలాలు లేవు. ఈ ప్రయాణం నాకెంతో సాఫీగా సాగినట్టు అనిపించింది. బయట చెప్పినట్టుగా ఇండస్ట్రీలో చెడు వాతావరణం నాకు కనిపించలేదు. నెక్ట్స్ ప్రాజెక్టుల గురించి చెప్పండి? మా అబ్బాయికి నేను ముందుగానే మాట ఇచ్చాను. మూడు సినిమాలు చేస్తానని చెప్పానని. అప్పటి వరకు మా వాడు నిరూపించుకుని హీరోగా నిలబడితే ఓకే. లేదంటే మళ్లీ మా ఊరికి వచ్చి వ్యవసాయం చేయాలని ముందే చెప్పాను. అలా నేను మా వాడితో కచ్చితంగా నాకున్న స్థోమతలో మూడు సినిమాలు అయితే చేస్తాను.

## చేయూత పెన్షన్ లైవ్ నెస్ అథెంటికేషన్ ను పారదర్శకంగా నిర్వహించాలి...

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రతి గ్రామంలో ఉపాధి హామీ క్రింద కనీసం 20 పనులను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ చేయాలి

మెటీరియల్ కాంపోనెంట్ నిధులను వచ్చే 40 రోజుల్లో పూర్తిగా వినియోగించాలి

దివ్యాంగుల సదరం కేంద్రాల్లో ఆధునిక సౌకర్యాలు కల్పించాలి

పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మే-20:** చేయూత పెన్షనర్ల లైవ్ అథెంటికేషన్ ను పారదర్శకంగా నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్ ఉపాధి హామీ పనులు, చేయూత ఫించన్ సర్వే, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలుపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్ష నిర్వహిస్తూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఇచ్చిన సూచనలను క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ క్రింద కింద వేజ్, మెటీరియల్ కాంపోనెంట్ పనులను వేగవంతం చేసి, ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం 20 పనులను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ చేయాలని సూచించారు. రోజువారీ కార్మికులసమీకరణ పెంచి, పనులను ఉదయం వేళల్లోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే 40 రోజుల్లో మెటీరియల్ కాంపోనెంట్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించాలని, వాటర్ హార్వెస్టింగ్ పనుల వివరాలను సంబంధిత పోర్టల్‌లో వెంటనే అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీ భవనాలు, వీఓ భవనాల నిర్మాణాల పురోగతిపై పూర్తి వివరాలతో నివేదికలను ఎంపీడీవోలు అత్యవసరంగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్ని భవనాలు మంజూరయ్యాయి, ఎన్ని పనులు ప్రారంభమయ్యాయి, ఎన్ని పూర్తయ్యాయి, ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయనే వివరాలను నివేదికలో పొందుపరచాలని సూచించారు ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీరామ్, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలు, ఏపీఓలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

## నాగోల్‌లో రాజ్ కోట బిర్యానీ సెంటర్ ప్రారంభోత్సవం



మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ నాగోల్ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రాజ్ కోట బిర్యానీ సెంటర్ ను తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యువత స్వయం ఉపాధి వైపు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొంటూ, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించి వ్యాపారాన్ని విజయవంతంగా కొనసాగించాలని యాజమాన్యానికి సూచించారు. అనంతరం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వినోద్ యాదవ్, నరేష్ యాదవ్, రాము గౌడ్, సంతోష్ కుమార్, శివ కుమార్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

త్వరలోనే క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై సిపిఎం ఇంటింటి సర్వే

మండల కమిటీ సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య డిమాండ్




**గార్ల, మే 20 (అక్షర రేఖ)** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైశీదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య మండిపడ్డారు. స్థానిక మంగపతి రావు భవనంలో జి.రాజారావు అధ్యక్షతన బుధవారం జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో జి నాగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సం,లు గడుస్తున్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదని,పెన్షన్ లు పెంచ లేదని, భూమిలేని వ్యవసాయ కార్మికులకు,ఆటో కార్మికులకు సం,నికి 12 వేల రూ,లు చొప్పున ఇస్తామని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామన్న హామీలను తుంగలో తొక్కారని మండిపడ్డారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, సభ్యులు వెంకటేశ్వర్లు, వీరాస్వామి,గోవింద్,నాగమణి, ఈశ్వర్ లింగం,ఎల్లయ్య, రమా, బాబు, మౌలానా, శ్రీను, బాబు లు ఉన్నారు.

## ఉద్యమకారుల సంక్షేమ సంఘం నియోజవర్గ కన్వీనర్ గా బండి మహేష్ ఏకగ్రీవంగా ఎన్నిక



**అక్షర్ రేఖ ప్రతినిధి మే 20 యాచారం** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంగం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కన్వీనర్ గా బండి మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఇబ్రహీంపట్నం తెలంగాణ ఉద్యమకారుల విక్షేమ సంఘం నియోజవర్గం కన్వీనర్ గా బండి మహేష్ ను ఎన్నుకోవడం జరిగింది. నియోజవర్గ గౌరవాధ్యక్షులుగా జె శ్రీనివాస్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నియోజకవర్గంలోనే ప్రతి ఉద్యమకారుడు గౌరవించుటకు స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు మీ కమిటీలో డి జగన్ అడ్వకేట్ చేసి వేణుగోపాలరావు అశోక్ డాక్టర్ జేఏసీ. సూర సత్యనారాయణ ఆర్ కృష్ణ యాదవ్ జెఎసి మోహన్ రెడ్డి మంచాల సీనియర్ ఉద్యమకారులు ఆచరణ శంకర్ ఉద్యమ నాయకులు రవీందర్ గుప్త సీనియర్ రాజకీయుడు మరియు జేఏసీ నాయకులు డి సత్యనారాయణ సీనియర్ ఉద్యమ నాయకులు చిందం రఘుపతి సీనియర్ ఉద్యమకారుడు నూతన గంటి శేఖర్ ప్రజాసంఘాల నాయకులు ఈ జగదీష్ మాజీ జేఏసీ చైర్మన్ పసునూరి వినోద్ గుప్తా జీవనాయకులు శెట్టి మల్ల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికల రావడం జరిగింది ఈ సందర్భంగా ఉద్యమకారుల సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ గా ఎన్నికైన మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఉద్యమానికి గుర్తించి వారికి ఉద్యమ యోధులుగా గుర్తించి ఇంటి స్థలాలు అలాగే పింఛన్లు విద్యా వైద్య రంగాల్లో రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు త్వరలో ఇబ్రహీంపట్నం ఉద్యమకారుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఒక్క ఉద్యమకారునికి గుర్తింపు పత్రాన్ని అందజేస్తామని తెలిపారు ఈ సందర్భంగా మంచాలు మండల్ కోఆర్డినేటర్ కమిటీ నియమించారు అందులో ఇటీవల ప్రకాష్ రెడ్డి కన్వీనర్ గా ఎండి జాన్ పాషా వీరమల్ల రంజాన్ గౌడ్ కీసర ముని శ్రీశైలం మంత్రి నరసింహ అలాగే ఇబ్రహీంపట్నం కమిటీలో బి సుధాకర్ గౌడ్, కట్ట గణేష్ మడుపు గోపాల్ డాక్టర్ లింగం గుడ్ల మహేష్ గౌరిగి కృష్ణ యాదవ్ లను నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో గిరి శేఖర్ గౌడ్ రాజన్న శ్రీనివాస్ రామకృష్ణ భాస్కర్ రెడ్డి తదితరు పాల్గొన్నారు

## ఒకే స్కూల్‌కు రెండు అనుమతులా..?


ఎక్సెంట్ స్కూల్ పై అనుమానాలు

7వ తరగతి వరకు ఒక స్కూల్.. 8,9,10 తరగతులకు మరో స్కూల్ పేరా..?

మామూళ్ల మాయలో విద్యాశాఖ అధికారులు..?

పెట్రోల్ బంక్‌కు స్కూల్ సమీపంలో అనుమతి ఎలా..?

మాజీ ఎంపీటీసీ కొండేరు రాము తీవ్ర ఆరోపణలు




**మణుగూరు, మే 20, అక్షరరేఖ** పినపాక మండలం ఏడుల్ల బయ్యారం ప్రధాన రహదారి పక్కన నిర్వహిస్తున్న "ఎక్సెంట్ స్కూల్" వ్యవహారం వివాదాలకు దారితీస్తోంది. పాఠశాల అనుమతులు, భద్రతా ప్రమాణాలు, పెట్రోల్ బంక్ సమీపంలో విద్యాసంస్థ నిర్వహణ వంటి అంశాలపై స్థానికుల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయం పై స్థానిక ఎంఈఓను వివరణ కోరగా, ఎక్సెంట్ స్కూల్‌కు 7వ తరగతి వరకు అనుమతులు ఉన్నాయని, 8,9,10వ తరగతులకు "భాష స్కూల్" పేరుతో అనుమతులు మంజూరయ్యాయని తెలిపారు. అయితే ఒకే ప్రాంగణంలో రెండు వేర్వేరు పాఠశాలల పేర్లతో తరగతులు నిర్వహించడం ఎలా సాధ్యమవుతుందని ఉప్పాక మాజీ ఎంపీటీసీ కొండేరు రాము ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా విద్యార్థులకు జారీ చేస్తున్న స్టడీ, కండక్ట్ సర్టిఫికెట్లు కూడా "ఎక్సెంట్ స్కూల్" పేరుతోనే ఇవ్వబడుతున్నాయని ఆయన ఆరోపించారు. ఇది అధికారిక రికార్డుల్లో గందరగోళానికి దారితీసే అంశమని, విద్యాశాఖ అధికారులు పూర్తిస్థాయిలో తనిఖీలు చేయకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పాఠశాల పక్కనే పెట్రోల్ బంక్ ఉండటంపై తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వందలాది మంది విద్యార్థులు రాకపోకలు సాగించే ప్రదేశంలో ఇంధన కేంద్రం ఉండటం ప్రమాదాలకు దారితీయవచ్చని వారు భావిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థుల భద్రతకు ఎలాంటి చర్యలు తీసుకున్నారన్నది ప్రశ్నార్థకంగా మారింది. అయితే స్కూల్‌కు అనుమతులు వచ్చిన తర్వాతే పెట్రోల్ బంక్‌కు అనుమతి మంజూరైందని స్థానిక ఎంఈఓ చెప్పడం మరింత చర్చనీయాంశమైంది. పెట్రోల్ బంక్‌లకు అనుమతులు మంజూరు చేసే సమయంలో విద్యాసంస్థలు, ఆసుపత్రులు, జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాలపై ప్రత్యేక నిబంధనలు అమల్లో ఉంటాయి. అగ్నిప్రమాద భద్రత, కనీస దూర ప్రమాణాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలు తప్పనిసరిగా పరిశీలించాల్సి ఉంటుంది. నియమ నిబంధనలు సక్రమంగా పాటించారా..? లేదా అధికారుల నిర్లక్ష్యంతో అనుమతులు ఇచ్చారా..? అన్న అంశాలపై జిల్లా స్థాయి విచారణ జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల భద్రతతో రాజీ పడకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సరైన ప్రణాళిక, ముందస్తు జాగ్రత్తలతో వరద విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు......

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

వరద సహాయక శిబిరాల్లో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలి

మ్యాన్‌హోల్స్ మూసివేత, ప్రమాదకర ప్రాంతాల గుర్తింపుకు ప్రాధాన్యత

వరద విపత్తుల సన్నద్ధతపై సమీక్షించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మే-20:** సరైన ప్రణాళిక, ముందస్తు జాగ్రత్తలతో వరద విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన వరద విపత్తుల సన్నద్ధత సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొని అధికారులతో ఖమ్మం, ఎదులాపురం మున్సిపాలిటీలు, సంబంధిత అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గత అనుభవాలను పరిశీలిస్తే ఖమ్మం, ఎదులాపురం ప్రాంతాలు వరదల ప్రభావానికి అధికంగా ప్రభావానికి గురవుతున్నాయని తెలిపారు. నీటి మట్టం 16 అడుగులకు చేరుకుంటే మొదటి దశ హెచ్చరిక, 19 అడుగులకు రెండవ దశ హెచ్చరిక, 24 అడుగులకు చివరి దశ హెచ్చరికలు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు, ముంపు ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రజలు సహకరించకపోయినా ప్రాణనష్టం జరగకుండా అవసరమైన పరిస్థితుల్లో తప్పనిసరిగా ఎవాక్యుయేషన్ చేపట్టాలని స్పష్టం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను మానసికంగా ముందుగానే సిద్ధం చేయాలని, సహాయక శిబిరాలకు అవసరమైన వస్తువులు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పడవలు, లైఫ్ జాకెట్లు, టార్చ్ లైట్లు, జిప్ కవర్లు తదితర సామగ్రిని సిద్ధంగా ఉంచడంతో పాటు మంచి ఈతగాళ్లను గుర్తించి అప్రమత్తంగా ఉంచాలని తెలిపారు. పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తించాలని, అవి ముంపు ప్రాంతాలకు సమీపంలో ఉండేలా చూడాలని సూచించారు. వరదల సమయంలో ఎగువ, దిగువ ప్రాంతాల నీటి మట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. మున్సిపల్ ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్‌ను పూర్తిస్థాయిలో పరిశీలించి మూసివేయాలని తెలిపారు. అభివృద్ధి పనుల కోసం తవ్విన ప్రదేశాలను స్పష్టంగా గుర్తించేలా డీమార్కేషన్ చేయాలని సూచించారు. వరదల సమయంలో క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి సమర్థవంతంగా పనిచేసేలా చూడాలని తెలిపారు. వరద ప్రవాహ మార్గాలు, ముంపు ప్రాంతాలపై పూర్తి నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఎదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖైరతాబాద్ నియోజకవర్గంలో బస్తీవాసుల దుస్థితి దారుణం

**కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై మండిపడ్డ ఎమ్మెల్సీ డా. శ్రవణ్ దాసోజు**

**ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ దందాలో మునిగిపోయిన మున్సిపల్ మంత్రి రేవంత్ రెడ్డి.**

**ఎప్పుడు పదవి ఊడిపోతుందోనని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్;**

**ప్రజా సమస్యలు పూర్తిగా గాలికి.ప్రకటనలకే పరిమితమైన "తెలంగాణ రైజింగ్"**

**సమస్యలు పరిష్కరించకుంటే జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం**



**హైదరాబాద్:** నగర నడిబొడ్డున, అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాంతంగా చెప్పుకునే ఖైరతాబాద్ నియోజకవర్గంలోని బంజారాహిల్స్ పరిధిలో బస్తీవాసులు నరకయాతన అనుభవిస్తున్నారని, కనీస మౌలిక వసతులు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్సీ డా. శ్రవణ్ దాసోజు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈరోజు ఖైరతాబాద్ నియోజకవర్గంలోని బంజారాహిల్స్ డివిజన్ నాయకులు జేజోళ్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో, శ్రీరామ్ నగర్ మరియు అంబేద్కర్ నగర్ బస్తీలకు చెందిన స్థానిక నాయకులు ఎండ్. అక్తర్, రమేష్, బస్వ గౌడ్, రాములు, శశికల సమక్షంలో ఎమ్మెల్సీ డా. శ్రవణ్ దాసోజు ఆయా బస్తీలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి, వారి ఆవేదనను ఆలకించారు. ప్రభుత్వ పెద్దలు, స్థానిక ఎమ్మెల్యేపై డా. శ్రవణ్ దాసోజు పదునైన విమర్శలు:మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ డా. శ్రవణ్ దాసోజు కాంగ్రెస్ ప్రభుత్వంపై, స్థానిక నాయకత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు:రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ దందా: "రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి అయిన రేవంత్ రెడ్డి బస్తీల అభివృద్ధిని వదిలేసి, 'ఫ్యూచర్ సిటీ' పేరు మీద రియల్ ఎస్టేట్ దందాలో మునిగిపోయారు. ఆయనకు రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ఉన్న శ్రద్ధ ప్రజల ప్రాణాలపై లేదు. "బిక్కుబిక్కుమంటున్న ఎమ్మెల్యే దానం నాగేందర్: "ఇక స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ విషయానికి వస్తే... ఫిరాయింపుల నేపథ్యంలో తన ఎమ్మెల్యే పదవి ఎప్పుడు ఊడిపోతుందో అనే భయంతో ఆయన బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. తన పదవిని కాపాడుకునే ఆరాటంలో పడి ప్రజలను, ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించారు. ఫలితంగా ఖైరతాబాద్ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు."

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దు

**కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**జగిత్యాల:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉన్న శక్తి రైస్ మిల్, అంతర్గాం, మోరపల్లి గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను, మేడిపల్లి మండలంలోని సురభి సూర్య రైస్ మిల్, మాచాపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలన కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం తూకం, నిల్వ, రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని ప్యాడి ప్రొటెక్ట్ చేయాలని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు, నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లులలో ధాన్యం నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియ, లోడింగ్ అన్‌లోడింగ్ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులను, మిల్లర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లుల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధు సూదన్, జివాకర్ రెడ్డి, డి ఎస్ ఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నేను ఎలాంటి వాడ్నో... అందరికి తెలుసు

**హైదరాబాద్ :** నేను ఎలాంటి వాడినో మా కార్యకర్తలకు తెలుసని, పోక్సో కేసులో తన కుమారుడిని స్వయంగా పోలీసులకు అప్పగించానని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. కన్న కొడుకును పోలీసులకు స్వయంగా అప్పగించిన సందర్భం ఏదైనా ఉందా అని ప్రశ్నించారు. విచారణకు పూర్తిస్థాయిలో సహకరించాలనే తాను కుమారుడిని అప్పగించినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీజేపీలో ప్రతి ఒక్కరూ సుశిక్షితులైన కార్యకర్తలే అన్నారు. కమిట్‌మెంట్‌తో పనిచేసే పార్టీ కార్యకర్తను 'మీ చివరి కోరిక ఏమిటి' అని అడిగితే చనిపోయిన తర్వాత బీజేపీ జెండా కప్పాలని కోరుకుంటామని అన్నారు. తనను పార్టీ నుంచి బర్తరఫ్ చేయాలని ఇతర పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారని ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ స్పందిస్తూ, కేసీఆర్ పార్టీకి లోక్ సభలో ఒక్క ఎంపీ కూడా లేరని అన్నారు. వారు ఫామ్ హౌస్‌లో కూర్చుని ఏదైనా చెబుతారని అన్నారు. ఆయన అవినీతి సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో కూల్చింది, ఆ కుటుంబ పాలనను అంతం చేసింది తామేనని అన్నారు. అందుకే తమపై అసత్య



ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

**రెండు కుటుంబాలు కలిసి మాట్లాడుకోవాలి**

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పోక్సో కేసులో అరెస్టు కావడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి ఈ కేసుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వివాదంతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కేసు పూర్తిగా రెండు కుటుంబాల మధ్య జరిగిన గొడవ అని ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాకేశ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తమకు వచ్చిన కొన్ని వీడియోల ప్రకారం ఆ రెండు కుటుంబాల మధ్య ఎంత సాన్నిహిత్యం ఉందో అర్థమవుతుందని చెప్పారు. బాధిత అమ్మాయి తల్లి భగీరథ్‌కు ఎంతో ప్రేమగా గోరు ముద్దలు తినిపించిన దృశ్యాలు ఆ వీడియోల్లో ఉన్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. అలాగే బాధిత అమ్మాయే స్వయంగా భగీరథ్‌ను కారులో తీసుకెళ్లినట్లు తెలిపారు. వారిద్దరూ చిన్నప్పటి నుంచి బావమరదళ్లలా కలిసి తిరిగారని, కలిసి పెరిగారని పేర్కొన్నారు. ఆ రెండు కుటుంబాలు కలిసి శ్రీశైలం, అరుణాచలం వంటి ప్రముఖ తీర్థయాత్రలకూ వెళ్లారని రాకేశ్ రెడ్డి వివరించారు. అంత బాగా ఉన్న సంబంధాలు ఎక్కడో తేడా కొట్టాయని, అందుకే ఈ పరిస్థితి వచ్చిందని అన్నారు. రాజకీయ నాయకుల కుటుంబాలకు బండి భగీరథ్ అంశం ఒక గుణపాఠం లాంటిదని అభిప్రాయపడ్డారు. చివరకు ఈ కేసును ఆ రెండు కుటుంబాలు కలిసి కూర్చొని పరిష్కరించుకుంటాయని తాను భావిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యూత్ లీడర్షిప్ సదస్సు

**నిర్మల్ :** "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్ గాంధీ సాంకేతిక శిక్షణ కేంద్రం (ఐటిఐ) లో బుధవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. "యూత్ లీడర్ షిప్ సమ్మిట్" అనే అంశంపై నిర్వహించిన ఈ సదస్సులో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పలువురు అధికారులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం యువతలో నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, దేశ రాజకీయాల్లో యువత పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు. యువజన, క్రీడల శాఖ ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమ్మిట్ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, ఐటీఐ కన్వీనర్ కోటిరెడ్డి, ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడే సరస్వతీ అంత్య పుష్కరాల ప్రారంభం

**కంచి స్వామి శ్రీ విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లచే తొలి పుష్కర స్నానం**

**హైదరాబాద్ :** కాళేశ్వరం వద్ద జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లను చేసింది. పుష్కర స్నానాలు మే 21 వ తేదీ నుండి 12 రోజుల పాటు (జూన్ 1 వరకు) జరగనున్నాయి. ఈ పుష్కరాలకు 30 నుండి 40 లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం భారీ ఎత్తున ఏర్పాట్లు చేసింది. గత సంవత్సరం జరిగిన సరస్వతీ ఆది పుష్కరాల సందర్భంగా జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ అంత్య పుష్కరాలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలను చేపట్టింది. ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పుష్కర ఘాట్ వద్ద కాయర్ మ్యాట్లు, చలువ పందిళ్లు, ఓ. ఆర్.ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పుష్కర ఘాట్ పరిసరాల్లోని 23 ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్, బీ.టి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. ఈ పుష్కరాల పనుల కోసం ప్రభుత్వం రూ. 30.63 కోట్ల నిధులను కేటాయించింది. కంచి స్వామి విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లచే తొలి పుష్కర స్నానం పుష్కరాల తొలిరోజైన 21 వ తేదీ తెల్లవారు జామున 5.43 గంటలకు కంచి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లు పుష్కర స్నానం చేసి అంత్య పుష్కరాలను లాంఛనంగా ప్రారంభిస్తారు. 21 వ తేదీ నుండి జూన్ 1 వతేదీ వరకు ప్రతీ రోజూ ఒక ప్రముఖ పీఠం స్వామిజీ ఈ పుష్కారాల్లో పాల్గొని పుణ్య స్నానం చేస్తారు. ప్రతీరోజూ ఉదయం హోమాల నిర్వహణ, సాయంత్రం పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం 90 షటిల్ బస్సులను ఏర్పాటు చేశారు. రెస్క్యూ బృందాలతోపాటు ప్రత్యేక శిక్షణ పొందిన 100 మంది గజ ఈతగాళ్లను సరస్వతీ ఘాట్, నదీ ప్రాంతంలో నియమించారు.

## ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టర్లకు దిశానిర్దేశం చేయాలని సీఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు**

**హైదరాబద్:** తీవ్రమైన వడ గాలులు, ఎండ తీవ్రతపై వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండనున్నందున ఆయా జిల్లాల అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు తగిన సంఖ్యలో అందుబాటులో ఉంచాలని, తాగు నీరు, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఎం ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మొదలు జిల్లా ఆసుపత్రుల వరకు వైద్యారోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వడదెబ్బతో ఎవరైనా ఆసుపత్రుల్లో చేరితే తగిన వైద్య సహాయం అందించాలని సీఎం ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం ప్రయాణాలు చేయకుండా ఉండాలని సీఎం సూచించారు. ఆయా జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కలెక్టర్లకు దిశానిర్దేశం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు..!

## ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ నిర్వహించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్ :** స్టేషన్ అధికారులు పారదర్శకంగా ఫిర్యాదుల విచారణ నిర్వహించి భాదితులకు బాసటగా నిలవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ సీపీ బుధవారం ఈస్ట్ జోన్ పరిధిలోని చెన్నరావుపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు చేశారు. ఈ ఉదయం చెన్నరావుపేట పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ పోలీస్ కమిషనర్ కు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్, ఐటీ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పనితీరును సీపీ సిబ్బందిని పని తీరును అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులతో పాటు, రౌడీ షీటర్లు, అనుమానితుల రికార్డులు, ప్రస్తుతం పెండింగ్ కేసుల రికార్డ్ లకు సీపీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుకున్నారు. చివరగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి కానిస్టేబుల్ గ్రామాలను సందర్శించి శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, ప్రతి గ్రామస్తుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా ట్రాఫిక్ రూల్స్ పై అవగహన కల్పించాలని,రోడ్డు ప్రమాదాల నివారణకై ముందస్తు చర్యలు తీసుకోవాలని, అక్రమ ఇసుక రవాణా, పాఠశాలల పరిసరాల్లో పోగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహారించాలని పోలీస్ కమిషనర్ అధికారులు, సిబ్బందికి తెలిపారు. ఈ తనిఖీలో నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్ చిన్నరావుపేట, నెక్కొండ ఎస్. ఐలు రాకేష్ రెడ్డి, మహేందర్ వున్నారు.

## కొనుగోలు కేంద్రాలలో నిలిచి ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**అధికారుల నిర్లక్ష్యంతోనే ధాన్యం కొనుగోలలో జాప్యం**

**భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ వేణుగోపాల్ రెడ్డి.**

**హుస్నాబాద్ :** అక్కన్నపేట మండలం నుండి దాదాపు 60 ట్రాక్టర్లు ఐకెపి,సొసైటీ కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం దాదాపు నాలుగు రోజుల నుండి మార్కెట్ యార్డ్ లోకి వచ్చిన ధాన్యాన్ని కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో కొనుగోలు ఆలస్యం అవుతుందని, కేవలం15 మందిని హమాలీలను పెట్టి అన్లోడ్ చేయడం వల్ల ట్రాక్టర్ యజమానులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇన్చార్జి కవ్వ వేణుగోపాల్ రెడ్డి ఆరోపించారు. వారు మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యంతోనే ధాన్యం కొనుగోలు ఆలస్యం జరుగుతుందని, మార్కెట్ యార్డ్ లోకి ధాన్యం తీసుకువచ్చే వాహనాలకు సెక్యూరిటీ లేకుండా పోతున్నదని ధాన్యం లోడింగ్ లో ఉండి రోజుల కొలది వాహనాలు నిలిచి ఉండడంతో వాహనాల నుండి జాకీలు, కవర్లు దొంగతనానికి గురవుతు న్నాయని ట్రాక్టర్ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అధిక లోడుతో వాహనాలు నిలిచి ఉండడంతో టైర్లకు హెయిర్ వచ్చి టైర్లు పగిలిపోయే అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీ కాంట్రాక్టు తీసుకున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యమైన సమాధానం చెబుతున్నారని, ఇష్టముంటే హమాలీలను ఉంచుతాము లేకుంటే ఈ హమాలీలను తీసుకెళ్తామని బహటంగా చెప్తున్నారన్నారు. ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాలు జిల్లా కలెక్టర్ కు,స్థానిక రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఏమాత్రం పట్టించుకోక పోవడం పై పట్టించుకోవడం పట్ల, రైతులపై కలెక్టర్ రైతుల పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థమవుతుందని అన్నారు. ఇప్ప టికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టించు కోని హుస్నాబాద్ లో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని,నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా పౌర సరఫరాల అధికారి, కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జరుగుతున్న నిర్లక్ష్యపు కాంట్రాక్టర్ పై చర్యలతో పాటు, దాదాపు మూడు నాలుగు రోజుల నుండి అక్కన్నపేట మండలం నుండి వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని లేనిచో భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనచేపడతామని కవ్వ వేణుగోపాల్ రెడ్డి హెచ్చరించారు.

## బిజినెస్

# ఐఐటీ-బీ.. ఆఫర్లు తగ్గినా.. పెరిగిన ప్యాకేజీలు!

## ఈవీలకు మారే ఉద్యోగులకు హైదరాబాద్ ఐటీ కంపెనీ ఆఫర్



ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు , హైదరాబాద్‌కు చెందిన టెక్ సంస్థ అజా కన్సల్టింగ్ సర్వీసెస్ కంపెనీ ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) కొనుగోలు చేసే తమ ఉద్యోగులకు ప్రోత్సాహకాలు ప్రకటించింది. ఈవీ కార్లు కొనుగోలు చేసే ఉద్యోగులకు రూ. 10 వేల ప్రోత్సాహకం, ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేసే వారికి రూ. 5 వేల ప్రోత్సాహకం అందజేస్తామని ఆ కంపెనీ సీఈఓ ఫణిరాజ్ జలిగామ ప్రకటించారు. పెట్రోల్, డీజిల్ వాహనాల స్థానంలో పర్యావరణ హితమైన ఈవీల వినియోగాన్ని ప్రోత్సహించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ తెలిపింది. ఇటీవల ఇజ్రాయెల్--ఇరాన్ ఘర్షణల నేపథ్యంలో ఇంధన కొరత ఏర్పడే పరిస్థితులు నెలకొన్నాయని, దాంతో ప్రధాన మంత్రి కార్ పూలింగ్‌ను ప్రోత్సహించడంతో పాటు పెట్రోల్, డీజిల్ వాహనాల నుంచి ఈవీలకు మారాలని, ప్రజా రవాణా వ్యవస్థను విస్తృతంగా వినియోగించాలని పిలుపునిచ్చారని ఫణిరాజ్ తెలిపారు. ఇంధన వినియోగాన్ని తగ్గించడం ద్వారా దేశ విదేశీ మారక నిల్వలను ఆదా చేయవచ్చన్నారు. ప్రధాని విజన్‌కు అనుగుణంగా ఈవీల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు సంస్థలో 'గ్రీన్ పాలసీ' /'ఈవీ పాలసీ'ను అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ఉద్యోగులు స్వచ్ఛమైన, ఇంధన పొదుపు కలిగిన రవాణా మార్గాలను ఎంచుకునేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు

## యశ్వంత్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లైసెన్స్ రద్దు

మహారాష్ట్రకు చెందిన సహకార బ్యాంకింగ్ రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సామాన్య డిపాజిటర్ల ప్రయోజనాలే పరమావధిగా పనిచేసే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ), నిబంధనలు ఉల్లంఘించిన బ్యాంకులపై చర్యలు చేపడుతోంది. మహారాష్ట్ర, ఫాల్టాన్‌కు చెందిన 'యశ్వంత్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్' లైసెన్స్‌ను రద్దు చేస్తున్నట్లు ఆర్‌బీఐ అధికారిక ప్రకటన విడుదల చేసింది. మంగళవారం పని వేళలు ముగిసినప్పటి నుంచి ఈ బ్యాంక్ ఎలాంటి బ్యాంకింగ్ కార్యకలాపాలు (డిపాజిట్లు స్వీకరించడం, రుణాల చెల్లింపులు వంటివి) నిర్వహించకూడదని ఆర్‌బీఐ స్పష్టం చేసింది.

### లైసెన్స్ రద్దుకు కారణాలు

బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949లోని కీలక నిబంధనలను పాటించడంలో యశ్వంత్ కో-ఆపరేటివ్ బ్యాంక్ పూర్తిగా విఫలమైందని ఆర్‌బీఐ పేర్కొంది. ఆర్‌బీఐ తెలిపిన వివరాల ప్రకారం.. బ్యాంక్ వద్ద ప్రస్తుతం ఉన్న ఆర్థిక వనరులు, సంపాదన సామర్థ్యం దాని ప్రస్తుత డిపాజిటర్లకు పూర్తి స్థాయిలో చెల్లింపులు చేయడానికి సరిపోవు. బ్యాంక్ భవిష్యత్తులో లాభాల్లోకి వచ్చే అవకాశాలు కనిపించడం లేదు.

---

ప్రపంచవ్యాప్తంగా ఐటీ, టెక్నాలజీ రంగాల్లో ఒడిదొడుకులు ఉన్నప్పటికీ దేశీయ ప్రతిష్టాత్మక విద్యాసంస్థ 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ - బాంబే' (ఐఐటీ-బీ) తన సత్తాను చాటుకుంది. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షిక ప్లేస్‌మెంట్ నివేదికను ఐఐటీ బాంబే తాజాగా విడుదల చేసింది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి మొత్తం ఉద్యోగ ఆఫర్ల సంఖ్య స్వల్పంగా తగ్గినప్పటికీ విద్యార్థులకు లభించిన సగటు, మధ్యస్థ వేతన ప్యాకేజీలు మాత్రం 10 శాతానికి పైగా పెరగడం విశేషం. జులై 2024 నుంచి జూన్ 2025 మధ్య రెండు విడతలుగా ఈ ప్లేస్‌మెంట్ ప్రక్రియ సాగింది.



### తగ్గిన ఆఫర్లు.. పెరిగిన డిమాండ్

ఈ ఏడాది ప్లేస్‌మెంట్ సీజన్‌లో విద్యార్థులు మొత్తం 1,422 ఉద్యోగ ఆఫర్లను అంగీకరించారు. ఇందులో అంతర్జాతీయ కంపెనీలు ఆఫర్ చేసిన 65 గ్లోబల్ ఆఫర్లు కూడా ఉన్నాయి. ఐఐటీ-బీలో ఈసారి రిజిస్టర్ చేసుకున్న విద్యార్థుల సంఖ్య స్వల్పంగా 2% పెరిగి 2,469 కి చేరింది. వీరిలో 2,040 మంది విద్యార్థులు రెండు దశల్లోనూ క్రియాశీలకంగా పాల్గొన్నారు. అయితే, కొన్ని గ్లోబల్ కంపెనీలు నియామకాల్లో ఆచితూచి వ్యవహరించడంతో మొత్తం ఆఫర్ల సంఖ్య గత ఏడాదితో పోలిస్తే సుమారు 3.5% మేర తగ్గింది. భారీ ప్యాకేజీలు సాధించిన విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఉద్యోగం సాధించిన వారి సగటు వార్షిక వేతనం రూ. 26.45 లక్షలుగా ఉంది.

### రంగాల వారీగా నియామకాలు

ఇంజినీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాలు ఎప్పటిలాగే సింహభాగాన్ని ఆక్రమించగా.. కన్సల్టింగ్, ఫైనాన్స్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్ రంగాలు గట్టి పోటీనిచ్చాయి.

| రంగం | కంపెనీల సంఖ్య | లభించిన ఆఫర్లు |
|---|---|---|
| ఇంజినీరింగ్ విభాగం | 96 | 429 |
| ఐటీ | 124 | 393 |

గమనిక: ఐటీ రిక్రూటర్లలో 99 కంపెనీలు కేవలం కోర్ సాఫ్ట్‌వేర్ పాత్రల కోసమే విద్యార్థులను ఎంపిక చేసుకున్నాయి.

### బీటెక్, కంప్యూటర్ సైన్స్‌దే జోరు

కోర్సుల వారీగా చూస్తే బీటెక్, డ్యూయల్ డిగ్రీ విద్యార్థులకు కంపెనీల నుంచి భారీ డిమాండ్ వ్యక్తమైంది. బీటెక్‌కు సంబంధించి దాదాపు 82 శాతం ప్లేస్‌మెంట్ రేటు నమోదైంది. డ్యూయల్ డిగ్రీ పరంగా 80 శాతం మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. 72 శాతానికి పైగా ఎంటెక్ విద్యార్థులు ప్లేస్‌మెంట్లు పొందారు. అత్యంత డిమాండ్ ఉన్న కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో రిజిస్టర్ చేసుకున్న 277 మంది విద్యార్థులలో 258 మంది అత్యుత్తమ ప్యాకేజీలు పొందారు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాలు కూడా మెరుగైన ప్లేస్‌మెంట్ గణాంకాలను నమోదు చేశాయి.

### పీహెచ్‌డీల చూపు.. స్టార్టప్‌ల వైపు!

ఇతర రెగ్యులర్ కోర్సులతో పోలిస్తే పీహెచ్‌డీ విద్యార్థుల ప్లేస్‌మెంట్ గణాంకాలు తక్కువగా ఉన్నాయి. అయితే దీనికి కారణం ఉద్యోగాలు లేకపోవడం కాదు; గ్రాడ్యుయేటింగ్ పరిశోధకులు కార్పొరేట్ ఉద్యోగాల కంటే పోస్ట్-డాక్టోరల్ ఫెలోషిప్‌లు, సొంతంగా స్టార్టప్ వెంచర్లను ప్రారంభించడానికే మొగ్గు చూపడం వల్లనేనని నివేదిక స్పష్టం చేసింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. చివరి గంటలో కోలుకున్నాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో ఓ దశలో 600కు పైగా పాయింట్ల నష్టాలను చవిచూసిన నిఫ్టీ లాభాల్లో ముగియడం గమనార్హం. ఆసియా మార్కెట్‌లు చాలా వరకు నష్టాల్లో ముగియగా.. యూరోపియన్ మార్కెట్‌లు లాభాల్లో ప్రారంభమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 74,806. 49 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 75,200.85) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 74,529.41 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివర్లో కోలుకుని 117.54 పాయింట్ల లాభంతో 75,318.39 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 41 పాయింట్ల లాభంతో 23,659 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 96.83గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, ట్రెంట్, ఇండిగో, యాక్సిస్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. బీఈఎల్, టెక్ మహీంద్రా, ఎటెర్నల్, టాటా స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 109 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4491 డాలర్ల వద్ద



---

# పాక్‌కు ఘోర పరాభవం..

# చరిత్ర సృష్టించిన బంగ్లాదేశ్

పాకిస్తాన్ టెస్ట్ జట్టుకు ఘోర పరాభవం? ఎదురైంది. తొలిసారి ఈ జట్టు బంగ్లాదేశ్ చేతిలో వైట్‌వాష్‌కు గురైంది. సిల్హెట్ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో 78 పరుగుల తేడాతో ఓడటంతో 0-2తో క్లీన్ స్వీప్ అయ్యింది. రెండు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లోని తొలి టెస్ట్‌లో బంగ్లాదేశ్ 104 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో బంగ్లాదేశ్ డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో ఐదో స్థానానికి ఎగబాకింది. ఈ క్రమంలో ఆ జట్టు భారత్‌ను సైతం కిందకు (ఆరో స్థానానికి) నెట్టింది. ఆసీస్, న్యూజిలాండ్, సౌతాఫ్రికా, శ్రీలంక టాప్-4 జట్లుగా కొనసాగుతున్నాయి. ఈ ఓటమితో పాక్ మరింత పతనమై ఎనిమిదో స్థానానికి పడిపోయింది. ఈ గెలుపు బంగ్లాదేశ్‌కు పాక్‌పై వరుసగా నాలుగవది. అంతకుముందు రెండు టెస్ట్‌లకు బంగ్లాదేశ్ పాక్ గడ్డపైనే గెలిచింది. ఈ ఏడాది మార్చిలో బంగ్లా జట్టు పాక్‌ను వన్డే సిరీస్‌లోనూ ఓడించింది.



### రిజ్వాన్ పోరాటం వృధా

437 పరుగుల భారీ లక్ష్యఛేదనలో 316-7 స్కోర్ వద్ద చివరి రోజు ఆటను ప్రారంభించిన పాక్.. కొద్దిసేపటిలోనే మిగిలిన 3 వికెట్లు కోల్పోయి 358 పరుగుల వద్ద ఆలౌటైంది. ఓవర్‌నైట్ బ్యాటర్ మొహమ్మద్ రిజ్వాన్ (94) పాక్‌ను గట్టెక్కించే ప్రయత్నంలో విఫలమయ్యాడు. అతని పోరాటం వృధా అయ్యింది. తైజుల్ ఇస్లాం (34.2-4-120-6) అద్భుత ప్రదర్శనలతో పాక్ పతనాన్ని శాశించాడు. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ తొలుత బ్యాటింగ్ చేసి తొలి ఇన్నింగ్స్‌లో 278 పరుగులకు ఆలౌటైంది. లిటన్ దాస్ (126) సెంచరీతో కదంతొక్కాడు. పాక్ బౌలర్లలో ఖుర్రమ్ షెహజాద్ (17-1-81-4), మొహమ్మద్ అబ్బాస్ (16-3-45-3) రాణించారు. అనంతరం పాక్ కూడా తొలి ఇన్నింగ్స్‌లో తడబడింది. బాబర్ ఆజం (68) ఒక్కడే రాణించడంతో అతి కష్టంమీద 232 పరుగులు చేసింది. బంగ్లా బౌలర్లలో తైజుల్, నహిద్ రాణా తలో 3, తస్కిన్, మెహిది హసన్ మిరాజ్ చెరో 2 వికెట్లతో పాక్ ఆట కట్టించారు. కీలక ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లాదేశ్ ఈ ఇన్నింగ్స్‌లోనూ తొలుత తడబడినప్పటికీ.. ఆతర్వాత అనూహ్యంగా పుంజుకుంది. ముష్ఫికర్ రహీం? (137) సూపర్ సెంచరీతో చెలరేగాడు. ఫలితంగా బంగ్లాదేశ్ 390 పరుగుల భారీ స్కోర్ చేసి పాక్‌కు 437 పరుగుల టార్గెట్ సెట్ చేసింది. ఛేదనలో రిజ్వాన్ సహా షాన్ మసూద్ (71), సల్మాన్ అఘా (71) అర్ధ సెంచరీతో రాణించినా పాక్‌ను గట్టెక్కించలేకపోయారు.

## 'కశ్మీరీ అని చులకన.. అందుకే ఎంపిక చేయలేదా?'

ఐపీఎల్ 2026 సీజన్ ముగిసిన వెంటనే భారత జట్టు స్వదేశంలో అఫ్గానిస్తాన్‌తో టెస్టు, వన్డే సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌కు సంబంధించి బీసీసీఐ సెలెక్షన్ కమిటీ మంగళవారం గిల్ నేతృత్వంలో 15 మందితో కూడిన టీమిండియాను ప్రకటించింది. సీనియర్లతో పాటు ప్రిన్స్ యాదవ్, మానవ్ సుతార్, హర్ష్ దూబే, గుర్‌నూర్ బ్రార్ వంటి కొత్త ముఖాలకు బీసీసీఐ చోటు కల్పించింది. అయితే దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణించిన జమ్మూ కశ్మీర్ క్రికెటర్ అకిబ్ నబీని సెలెక్టర్లు పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 2025-26 రంజీ సీజన్‌లో జమ్మూ కశ్మీర్‌కు ప్రాతినిధ్యం వహించిన అకిబ్ నబీ 10 మ్యాచ్‌ల్లోనే 60 వికెట్లు తీశాడు. తద్వారా ఫైనల్లో కర్ణాటకను ఓడించి జమ్మూ కశ్మీర్ టైటిల్ అందుకోవడంలో అకిబ్ నబీ కీలకపాత్ర పోషించాడు. ఈ నేపథ్యంలో బీసీసీఐ అకిబ్ నబీని ఎంపిక చేయకపోవడంపై రాజకీయ వివాదం అలుముకుంది. అకిబ్ నబీ కశ్మీర్‌కు చెందిన వ్యక్తి అన్న చులకన భావంతోనే బీసీసీఐ అఫ్గానిస్తాన్‌తో టెస్టుకు భారత జట్టుకు ఎంపిక చేయలేదంటూ కశ్మీర్‌కు చెందిన రాజకీయ నేత, పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీకి చెందిన వహీద్ ఉర్ రెహమాన్-పరా సంచలన వ్యాఖ్యలు చేశారు. స్వయానా దేశ ప్రధాని, ప్రజల చేత శెభాష్ అనిపించుకున్న అకిబ్ నబీ సంచలన ప్రదర్శన బీసీసీఐ కళ్లకు కనిపించలేదా అంటూ వహీద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## స్పోర్ట్స్

## క్రిస్ గేల్ రికార్డును బ్రేక్ చేసి చరిత్ర సృష్టిస్తాడు.. వైభవ్ సూర్యవంశీపై కుంబ్లే ప్రశంసలు



**న్యూఢిల్లీ:** టీనేజ్ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీపై.. మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే ప్రశంసలు కురిపించారు. విండీస్ బ్యాటర్ క్రిస్ గేల్ రికార్డును బ్రేక్ చేసే సత్తా వైభవ్‌కు ఉన్నట్లు చెప్పారు. సూర్యవంశీ తన బ్యాటింగ్ శైలితో ఆకట్టుకుంటున్నట్లు తెలిపారు. ఐపీఎల్‌లో ఓ సీజన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు క్రిస్ గేల్ పేరిట ఉన్నది. అయితే ఆ రికార్డును సూర్యవంశీ అధిగమిస్తాడని కుంబ్లే అభిప్రాయపడుతున్నారు. మంగళవారం లక్నోతో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ ఆరు సిక్సర్లు కొట్టాడు. దీంతో ఇప్పటి వరకు ఈ సీజన్‌లో సూర్యవంశీ 53 సిక్సర్లు బాదాడు. అయితే గతంలో క్రిస్ గేల్ ఓ ఐపీఎల్ సీజన్‌లో అత్యధికంగా 59 సిక్సర్లు బాదాడు. ఇక ఆ సిక్సర్ల రికార్డును బ్రేక్ చేసే అవకాశం సూర్యవంశీకి ఉన్నట్లు కుంబ్లే పేర్కొన్నారు. ఆర్ఆర్ జట్టుకు లీగ్ దశలో మరో మ్యాచ్ ఆడనున్నది, ఒకవేళ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తే, అప్పుడు గేల్ రికార్డును కచ్చితంగా సూర్యవంశీ బ్రేక్ చేస్తాడని కుంబ్లే అన్నారు. వైభవ్‌కు సిక్సర్లు కొట్టే సత్తా ఉందని, అతను కవర్ మీదుగా చాలా ఈజీగా సిక్సర్ కొడుతున్నాడని, దిగ్వేశ్ రాథీ బౌలింగ్‌లో పలుమార్లు ఆ షాట్ ఆడాడనని, ఆ ట్యాలెంట్‌ను పొగిడేందుకు తనకు మాటలు రావడం లేదని కుంబ్లే అన్నారు. చాలా స్పెషల్ ట్యాలెంట్ ఉందని చెప్పారు. అతని మైండ్‌సెట్ కూడా చాలా భిన్నంగా ఉందని, మాట్లాడిన ప్రతిసారీ చాలా పరిపక్వతతో మాట్లాడినట్లుగా ఉంటుందన్నారు. చిన్న వయసులోనే అతను పెద్ద స్టార్ అయిపోయాడని, కానీ చాలా ఒదిగా ఉంటున్నాడని, అంటే చాలా సుదీర్ఘమైన కెరీర్‌కు అతను సిద్ధమైనట్లు తెలుస్తోందని కుంబ్లే అభిప్రాయపడ్డారు.



# ఒక్కసారి మోసం చేస్తే జీవితాంతం క్షమించకూడదా?

తెలిసో తెలియకో ఏదో ఒకసారి చీటింగ్ చేస్తే తప్పేం కాదంటోంది హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. అలా అని మోసం చేయడాన్ని తాను సమర్థించడం లేదని చెప్తోంది. రకుల్ కథానాయికగా నటించిన తాజా చిత్రం 'పతీ పత్నీ ఔర్ వో దో'. ఇటీవల రిలీజైన ఈ హిందీ సినిమా ఇప్పటివరకు రూ.30 కోట్లకు పైగా రాబట్టింది. పాజిటివ్ టాక్‌తో థియేటర్లలో విజయవంతంగా ఆడుతోంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా హీరో ఆయుష్మాన్ ఖురానా, హీరోయిన్లు సారా అలీ ఖాన్, రకుల్ ప్రీత్ ఓ ఇంటర్వ్యూకు హాజరయ్యారు. రిలేషన్‌షిప్‌లో ఉన్నప్పుడు పార్ట్‌నర్ మోసం చేస్తే ఒప్పుకుంటారా? అన్న ప్రశ్నకు ముగ్గురూ విభిన్నంగా స్పందించారు. మొదటగా సారా అలీ ఖాన్.. మోసం చేయడం సరికాదు, కానీ మోసం జరిగితే మాత్రం కచ్చితంగా సారీ చెప్పాలి అంది. దానికి రకుల్ కూడా అవునని వంత పాడింది. అయితే ఆయుష్మాన్ ఖురానా మాత్రం పెళ్లయ్యాక ప్రత్యేక షరతులుంటాయి. ఒకవేళ ఏదైనా పొరపాటు జరిగి, దానికి బాధపడుతూ నిజాయితీగా సారీ చెప్పినప్పుడు క్షమించేయడమే ఉత్తమం. మనిషన్నాక చిన్నపాటి పొరపాట్లు చేస్తూనే ఉంటాడు. వాటిని పెద్దగా చూడకూడదు. అయితే పొరపాట్లు చేయడమే పనిగా పెట్టుకోవడం మాత్రం సరికాదు అన్నాడు. అలాగైతే ఒకసారి చీట్ చేస్తే క్షమించేయొచ్చా? అని సారా అడగ్గా కుదరదని రకుల్ బదులిచ్చింది. కానీ, అంతలోనే మళ్లీ మాట మార్చేసింది. 'ఎవరైనా అనుకోకుండా పొరపాటు చేస్తే మాత్రం క్షమించేయొచ్చు. ఎందుకంటే జీవితం చాలా పెద్దది. ఒక్క పొరపాటు చేసినందుకు జీవితాంతం అవతలి వ్యక్తిని క్షమించకుండా ఉండటం కరెక్ట్ కాదు. అలా అని ఇది నా జీవితానికి, నా భర్తకు వర్తించదు' అని రకుల్ పేర్కొంది.

# బర్త్‌డే రోజు తారక్ స్పెషల్ పోస్ట్.. వాటిని పరిచయం చేస్తూ..



యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ఇంట్లో కొత్త అతిథులు వచ్చి చేరాయి. రెండు అందమైన రామచిలుకలు తారక్‌తో కలిసి ఆడుకుంటున్నాయి. అందుకు సంబంధించిన ఫోటోలను ఎన్టీఆర్ తన బర్త్‌డే (మే 20) సందర్భంగా సోషల్ మీడియాలో షేర్ చేశాడు. వాటికి అసాహి, యూహి అని పేర్లు పెట్టినట్లు తెలిపాడు. ఇవి జపనీస్ పేర్లు. అసాహి అంటే సూర్యోదయం, యూహి అంటే సూర్యాస్తమయం అని అర్థం. జపాన్ దేశంపై తనకున్న ప్రేమతోనే పెంపుడు పక్షులకు జపనీస్ పేర్లు పెట్టినట్లు వెల్లడించాడు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.

**తారక్ కెరీర్ మొదలైందిలా..**

దివంగత నటుడు ఎన్టీరామారావు నట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నాడు జూనియర్ ఎన్టీఆర్. తాత ఎన్టీఆర్ నటించిన బ్రహ్మర్షి విశ్వామిత్రలో బాలనటుడిగా తొలిసారి తెరపై కనిపించాడు. నిన్ను చూడాలని చిత్రంతో హీరోగా మారాడు. స్టూడెంట్ నెం.1, ఆది, అల్లరి రాముడు, సింహాద్రి, ఆంధ్రావాలా, యమదొంగ, అదుర్స్, నాన్నకు ప్రేమతో, జనతా గ్యారేజ్, ఆర్ఆర్ఆర్.. ఇలా అనేక హిట్ చిత్రాల్లో నటించాడు.

**సినిమా**

చివరగా తెలుగులో దేవర: పార్ట్ 1తో హిట్ అందుకున్నాడు. హృతిక్ రోషన్ వార్ 2 మూవీతో బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చాడు. కానీ, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడింది. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో డ్రాగన్ సినిమా చేస్తున్నాడు. ఈ మూవీ వచ్చే ఏడాది జూన్‌లో విడుదల కానుంది. అలాగే తారక్ చేతిలో దేవర 2 కూడా ఉంది.



# ఆకట్టుకునేలా 'రమణి కళ్యాణం' ట్రైలర్

ఈ మధ్యకాలంలో ప్రేక్షకులు భారీ యాక్షన్, హంగామా కంటే మనసుకు దగ్గరయ్యే కథలకే ఎక్కువగా కనెక్ట్ అవుతున్నారు. ముఖ్యంగా ఫ్యామిలీతో కలిసి చూసేలా ఉండే క్లీన్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్స్ కోసం ఆడియన్స్ ఎదురుచూస్తున్నారు. అలాంటి ఓ మూవీ 'రమణీ కళ్యాణం'. ఇప్పటికే టీజర్, టైటిల్ సాంగ్‌తో ఆకట్టుకోగా ఇప్పుడు ట్రైలర్ రిలీజ్ చేశారు. కోల్పోయిన ప్రతి వారి దగ్గర ఒక కథ ఉంటుంది అనే డైలాగ్‌తో ట్రైలర్ మొదలైంది. సంజన ఆర్జే ఓ సింగర్. తనకి చుపులేదు. మరోవైపు నడవలేని స్థితిలో ఉంటాడు రాజ్. ఈ రెండు పాత్రల మధ్య ప్రేమ ఎలా పుట్టింది? చివరకు ఏమైందనేదే కాన్సెప్ట్. విజయ్ ఆదిరెడ్డి దర్శకత్వం వహించారు. సూర్య వశిష్ట, దీప్షిక చంద్రన్ హీరోహీరోయిన్లుగా నటించారు. 'కోర్ట్' ఫేం రామ్ జగదీష్ డైలాగ్స్ రాశారు. మే 22న అంటే ఈ శుక్రవారమే సినిమా థియేటర్లలోకి రానుంది.

# ఫ్లాప్ ఇచ్చిన డైరెక్టర్‌తో చై మూవీ!



ఆనందం, రన్, సండైకోళి (పందెం కోడి), పయ్యా (ఆవారా), అంజాన్ (సికిందర్) వంటి పలు విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు లింగుస్వామి. నిర్మాతగానూ పలు సక్సెస్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ఈయన ఇటీవల మంచి హిట్ కోసం ప్రయత్నిస్తున్నారనే చెప్పాలి. సండైకోళి చిత్రంతో విశాల్‌కు సూపర్ హిట్ చిత్రాన్ని ఇచ్చిన లింగుస్వామి ఇటీవల దానికి సీక్వెల్‌గా పందెం కోడి 2 చిత్రాన్ని చేశారు. అది అంచనాలను అందుకోలేకపోయింది.

**చిన్న గ్యాప్ తర్వాత..**

ఆ తర్వాత టాలీవుడ్ హీరో రామ్‌పోతినేని కథానాయకుడిగా ది వారియర్ చిత్రాన్ని చేశారు. కానీ ఈ మూవీ కూడా ఆశించిన విజయాన్ని అందుకోలేదు. దీంతో చిన్న గ్యాప్ తీసుకున్న ఈయన సంగీత దర్శకుడు విద్యాసాగర్ వారసుడిని హీరోగా పరిచయం చేయడానికి సిద్ధం అయ్యారు. అయితే ఆ చిత్రం ఏమైందో గానీ తాజాగా నాగచైతన్యతో మూవీ చేయబోతున్నట్లు సమాచారం. ఇది మంచి యాక్షన్‌తో కూడిన ఫ్యామిలీ ఎంటర్‌టెయినర్‌గా ఉంటుందని సమాచారం. ఈ మధ్య తండేల్ చిత్రంతో మంచి సక్సెస్ అందుకున్న నాగ చెతన్య ప్రస్తుతం వృషకర్మ అనే భారీ చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రం తర్వాత లింగుస్వామి దర్శకత్వంలో నటించే అవకాశం ఉంది. అయితే ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. తమిళంలో వెంకట్ ప్రభు డైరెక్షన్‌లో కస్టడీ సినిమా చేసి చేతులు కాల్చుకున్న చై.. లింగుసామితో సినిమా చేస్తాడా? లేదా? చూడాలి!



## చిక్కుల్లో 'ధురంధర్ 2'.. కేంద్రానికి దిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు!

బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించిన బాలీవుడ్ భారీ యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్ 2' చుట్టూ ఇప్పుడు చట్టపరమైన వివాదం ముసురుకుంది. ఈ సినిమాలో సాయుధ దళాల రహస్యాలను, వారి కార్యకలాపాలకు సంబంధించిన సున్నితమైన వివరాలను బహిర్గతం చేశారని, దీనివల్ల దేశ భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉందంటూ దిల్లీ హైకోర్టులో ఒక ప్రజాహిత వ్యాజ్యం దాఖలైంది. సశస్త్ర సీమా బల్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న దీపక్ కుమార్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. అయితే బుధవారం ఈ కేసుపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సినిమా అనేది కల్పిత కథ ఆధారంగా తెరకెక్కినప్పటికీ.. దేశ భద్రతా దళాల్లో పనిచేస్తున్న సిబ్బంది వ్యక్తం చేసిన ఆందోళనలను, అభ్యంతరాలను అంత తేలికగా తీసిపారేయలేం. ఈ వ్యవహారంపై తక్షణమే విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వంతో పాటు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్‌ను న్యాయస్థానం ఆదేశించింది. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా, దర్శకుడు ఆదిత్యధర్ కాంబినేషన్‌లో స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన 'ధురంధర్ 2' గత మార్చి నెలలో విడుదలై సంచలన విజయం సాధించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రూ. 1800 కోట్లకు పైగా వసూళ్లను సాధించి రికార్డు సృష్టించింది. ప్రస్తుతం విదేశాల్లో ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రం, భారతీయ ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. ఇండియాలో ఈ సినిమా జూన్ 4 నుంచి 'జియో హాట్‌స్టార్' వేదికగా డిజిటల్ స్ట్రీమింగ్ కానుంది.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com